
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28, నవంబర్ 2025 | 16 పేజీలు




# నామినేషన్ల స్వీకరణ.. ఘురూ..!

**సూర్యాపేట జిల్లాలో సర్పంచులకు 207, వార్డు స్థానాలకు 38 నామినేషన్లు దాఖలు**

**నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన పరిశీలకులు**

**సోషల్ మీడియా గ్రీవెన్స్ సెల్ ప్రారంభం**

**నల్లగొండ జిల్లాలో సర్పంచులకు 363, వార్డు స్థానాలకు 212 నామినేషన్లు దాఖలు**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత గ్రామపంచాయతీలకు, వార్డు సభ్యుల స్థానాలకు సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. పరిశీలకులు, కలెక్టర్లు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అదేవిధంగా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు జిల్లా కేంద్రాల్లో సోషల్ మీడియా గ్రీవెన్స్ సెల్ ప్రారంభించారు.

సూర్యాపేట జిల్లాలో 44 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు నల్లగొండ జిల్లాలో 117 క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే అనుమతించారు. మిగిలిన వారిని వాహనాలను 100 మీటర్ల దూరంలో నిలిపివేశారు. పోలీసులు నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో మొదటి విడత గా తుంగతుర్తి, నాగారం, నూతనకల్, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, సూర్యాపేట, ఆత్మకూర్ యస్ మండలాల పరిధిలోని 159 గ్రామపంచాయతీల లో సర్పంచుల స్థానాలకు 207 నామినేషన్లు మొదటి రోజైనా గురువారందాఖలు చేశారు. తుంగతుర్తి మండలంలోని 24 గ్రామపంచాయతీల సర్పంచులకు 24 నామినేషన్లు, నాగారం మండలంలోని 14 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 30 నామినేషన్లు, నూతనకల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 34 నామినేషన్లు, తిరుమలగిరి మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 17 నామినేషన్లు, జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 15




2 లో..



2 లో..

# నువ్వా.. నేనా..

**తెరపైకి వస్తున్న ఆశావాహులు**

**స్థానికం గెలుపు కోసం ప్రధాన పార్టీలు వ్యూహాలు**

**పల్లెపోరులో జోరు అందుకుంటున్న కసరత్తు**

**సర్పంచ్ ఆశావాహుల చరిష్మా, సేవలపై ఆరా..**

**వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టేందుకు యువత శ్రీకారం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** తొలి విడత పోలింగ్‌కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన తొలి రోజే జిల్లా వ్యాప్తంగా ఉత్సాహం నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి గ్రామాల్లో నడుస్తున్న చర్చలు, కూటములు, అంతర్గత రాజకీయం ఇప్పుడు తెర ముందు ప్రత్యక్షమవుతున్నాయి. ఈసారి ఎవరు?అనే సంకోచం, నువ్వా.. నేనా? అనే రాజకీయ దూకుడుగా మారుతోంది.

**నామినేషన్ల కౌంటర్ల వద్ద రద్దీ ...**

ఉదయం నుంచే అభ్యర్థులు, వారి అనుచరులతో కలిసి మండల కేంద్రాలకు తరలివచ్చారు. ఇప్పటి వరకు గ్రామాల్లో నడిచిన మోన ప్రచారం, ఇప్పుడు అధికారికత దిశగా అడుగులు వేసింది.యువత, మహిళలు, చదువు పొందిన



౩వ పేజీలో..

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని విస్మరిస్తే చర్యలు తప్పవు

**కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

ఎన్నికల ప్రవర్తన నియమావళిని విస్మరిస్తే వాదులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించే ప్రసక్తే లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం .హనుమంతరావు హెచ్చరించారు .ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొదటి విడతగా 6 మండలాల్లో 153 గ్రామ సర్పంచులు 1286 వార్డులు నెంబర్ల లకు

## నామినేషన్ల స్వీకరణ షురూ..!

(మొదటి పేజీ తరువాయి..)

నామినేషన్లు, మద్దిరాల మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 17 నామినేషన్లు, సూర్యాపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 40 నామినేషన్లు, ఆత్మకూర్ ఎస్ మండలంలోని 30 సర్పంచుల స్థానాలకు 30 నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలోని 1442 వార్డులకు 38 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నల్గొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని 318 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 363 నామినేషన్లు దాఖలయ్యాయి. చండూరు మండలంలోని 19 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 29 నామినేషన్లు, చిట్యాల మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 28 నామినేషన్లు, గట్టుపల్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 10 నామినేషన్లు, కనగల్ మండలంలోని 31 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 44 నామినేషన్లు, కట్టంగూరు మండలంలోని 22 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 23 నామినేషన్లు, కేతేపల్లి మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 31 నామినేషన్లు, మర్రిగూడ మండలంలోని 18 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 21 నామినేషన్లు, మునుగోడు మండలంలోని 28 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 33 నామినేషన్లు నకిరేకల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 21 నామినేషన్లు, నల్లగొండ మండలంలోని 31 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 25 నామినేషన్లు, నాంపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 27 నామినేషన్లు, నార్కెట్పల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు రెండు నామినేషన్లు, శాలిగౌరారం మండలంలోని 24 గ్రామపంచాయతీల సర్పంచులకు 34 నామినేషన్లు, తిప్పర్తి మండలంలోని 26 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 35 నామినేషన్లు దాఖలు చేశారు. నల్గొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని 318 గ్రామపంచాయతీలలోని 2,870 వార్డులకు 212 నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేట జిల్లాలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జనరల్ పరిశీలకులు రవి పరిశీలించారు. కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లకు అవగాహన కల్పించి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా చైతన్య పరచాలన్నారు. ఓటర్ స్లిప్స్ పంపిణీలో పొరపాట్లు జరగకుండా పారదర్శకత పాటించాలన్నారు. ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిర్ధారణ చేసిన తర్వాతే చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు ఎన్నికలలో అభ్యర్థులకు మద్దతు తెలిపిన ప్రచారంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు మొదటి విడతలో సూర్యాపేట జిల్లాలో 44 రెండో విడతలో 49 మూడో విడతలో 38 ఏర్పాటు చేశామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అభ్యర్థుల ఖర్చులు లెక్కించేందుకు 23 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు స్టాటిక్ టీములు నిరంతరము పర్యవేక్షిస్తాయని తెలిపారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు కేంద్రాల వద్ద బలగాలను ఏర్పాటు చేశామని ఐదు దశలలో బందోబస్తు ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సూర్యాపేటలో సోషల్ మీడియా గ్రీవెన్స్ సెల్ ప్రారంభించారు. సోషల్ మీడియాలో రాజకీయ ప్రచారము అసత్య ప్రచారం ద్వేషపూరిత పోస్టులు ఓటర్లను ప్రభావితం చేసే సందేశాలు ఉద్రిక్తలను రేకెత్తించే వ్యాఖ్యలు కఠినంగా నిషేధించినట్లు జాగ్రత్తగా పర్యవేక్షించాలని జనరల్ పరిశీలకులు రవి అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి మొబైల్ నెంబర్ 62814 92368 అందుబాటులో ఉంచాం అన్నారు. ఈ మొబైల్ నెంబర్కు ఫిర్యాదులకు సంబంధించి సమాచారం ఇవ్వవచ్చన్నారు అర్వపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలకులు రవి పరిశీలించారు. నూతనకల్ , ఆత్మకూరు ఎస్ మండలాలలోని పలు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. నల్లగొండ జిల్లాలోని చండూరు, నల్లగొండ డివిజన్లో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా ముగిసినట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రం ఎం సి ఎం సి కేంద్రాలను రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఆయన ప్రారంభించారు. రెండో విడత పది మండలాలలోని 252 గ్రామపంచాయతీలకు ఈ నెల 30న నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. మూడో విడత 9 మండలాల్లోని 269 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 3న నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు 285 రూట్లు, 177 మంది జోనల్ అధికారులను నల్లగొండ జిల్లాలో నియమించామన్నారు. ఎన్నికలపై ఎప్పటిక ప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా నారాయణ అమిత్ జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగులు పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. ఉద్యోగులుతం విధులను సమయపాలనతో బాధ్యతతో నిర్వహించాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు జోనల్ ఆఫీసర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆయా జిల్లాల ఎస్పీలు ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. కలెక్టర్లు కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## నువ్వా... నేనా

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యర్థుల సంఖ్య పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.30-40 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులే ఈసారి ఎక్కువగా నామినేషన్లు దాఖలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సర్పంచ్ అంటే ఇక కేవలం పదవి కాదు.. గ్రామ అభివృద్ధికి కేంద్రంఅనే నమ్మకంతో కొత్త తరానికి రాజకీయాలలో ఆసక్తి పెరిగింది.

### పార్టీల కసరత్తు...

సమీకరణలు, ఓటు శాతాల లెక్కలు పల్లెపోరులో కొత్త సమీకరణాలు రోజురోజుకు మారుతున్నాయి.ప్రధాన పార్టీలు పల్లె రాజకీయాలను తేలికగా తీసుకోవడం లేదు.గ్రామ స్థాయిలో చిన్న చిన్న గుంపులను కలిపి ఓటర్లను చేరుకునే ప్రణాళికలను ఎవరికి వారు సిద్ధం చేసుకుంటున్నారు.పార్టీ నేతలు తమ వర్గానికే కాక, ప్రత్యర్థి బలహీనతలపై కూడా మైక్రో లెవల్ రిపోర్టులు సేకరిస్తున్నారు.గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వర్గీయత,ఇవి ఈసారి కీలక అంశాలుగా మారాయి.

### అభ్యర్థుల చరిష్మా, సేవా చరిత్రపై ఓటర్ల ఆరా...

ఇక పల్లె ప్రజలు ఈసారి మరింత పరిశీలనాత్మకంగావ్యవహరిస్తున్నారు.ఎవరు నిజంగా పక్కనే ఉన్నారు?ఏళ్ల తరబడి గ్రామానికి ఏం చేశారు?వ్యక్తిగతం,పౌర సేవ ఏది బలంగా ఉంది?ఇలా అభ్యర్థులపై ప్రశ్నలు విసురుతున్నారు.గ్రామాల్లో నీటి సమస్య, రహదారులు, రోడ్లు వంటి పది సంవత్సరాల సమస్యలు ఎన్నికల కేంద్రాల్లో మళ్లీ చర్చకు వచ్చే అవకాశాలు లేకపోలేదు.

### వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టే వ్యూహాలు..

పలువురు గ్రామాల్లో ఇప్పటివరకు కొనసాగిన కుటుంబాధిపత్యం ఇప్పుడు సవాల్‌ను ఎదుర్కొంటోంది.యువత ప్రత్యర్థిగా ముందు కొస్తుండటం,సొంత పార్టీ వర్గాల్లోనే తిరుగుబాటు అభ్యర్థుల రాక,కుటుంబ పాలనపై ఓటర్లలో అలసటఈ మూడు కారణాలు కలిసి వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టే అవకాశాలు పెరిగాయి. ఇప్పటివరకు దశాబ్దాల కాలం నుంచి వారి వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న రాజకీయ ఆధిపత్యం చేలాయింపులతో ఎదురవుతున్న ఆవంతరాలకు చెక్ పెట్టేందుకు గ్రామాల్లో యువత ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. ఆర్థికంగా దివాలా తీసే అంచనాల ఉన్న వ్యక్తులను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి మరో ఐదేళ్లపాటు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలుస్తుందని పల్లె ప్రజానీకం ప్రత్యేక కోణంలో ఆలోచిస్తూ గ్రామంలోని స్థిరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజాసమస్యలపై నిరంతరం ఉన్నత అధికారులతో పాటు ఎంపీ ఎమ్మెల్యే మంత్రుల వద్ద ప్రస్తావించే అభ్యర్థులకు పట్టంకటే అవకాశాలు కొట్టోచ్చినట్లు గ్రామాల్లో కనిపిస్తుంది.కొన్ని పంచాయతీల్లో వృద్ధ నేతల స్థానంలో ఉన్నత విద్య, ఉద్యోగ అనుభవం కలిగిన వారే ముందుకు రావడం ప్రత్యేకతగా నిలుస్తోంది.ప్రతి గ్రామం ఒక రాజకీయ ప్రయోగశాలగా మారిన వేళ,గ్రామాల్లో నామినేష న్లతో మొదలైన ఈ ఉత్సాహం, ఇప్పుడు ఇంటింటా చర్చగా మారింది.ఒక్కో గ్రామం ఓ చిన్న ఎన్నికల యుద్ధరంగంలా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.రాత్రివేళ చాయ్ దుకాణాలు ప్రచార కేంద్రాలు అవుతున్నాయి.యువత సోషల్ మీడియా ద్వార కూడా ప్రచారం చేస్తోంది.ఈ ఎన్నికలు పెట్టుబడి పోటీ కాకూడదన్న, సేవా పరమైన పోటీ కావాలన్న అభిలాష ప్రజల్లో కనిపిస్తోంది.

## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త, నవంబర్ 27

స్థానిక న్యూ ఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల ఆరోగ్యకరమైన వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. దీనివల్ల వ్యాధులు దరిచేరవన్నారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూమేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

### సాధారణ ఎన్నికల పరిశీలకులు గౌతమి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు గౌతమి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డి. సి. పి అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు ,ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, నోడల్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీరు మారకపోతే కేసీఆర్ గతే పడుతుంది

### ఖమ్మం రైతు దీక్షలో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి

ఖమ్మం, నవంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్నం పెట్టే రైతన్న ఆవేదనలో కూరుకు పోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతోందని భారతీ య జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద బీజేపీ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షి గా ప్రమాణం చేసిన పాలకులు, నేడు రాజ్యాంగ విలు వలను తుంగలో తొక్కి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన మండ ిపడ్డారు. బాబాసాహెబ్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, రైతుల ను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ పతనానికి బాటలు వేసుకుంటోందని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా కేసీఆర్ గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు.వ్యవసాయ రంగానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ కేంద్రంపై నిందలు వేస్తోందని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధు సూదన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదే వరావు, పుల్లయ్య, వెంకట్, కిరణ్, వీరస్వామి, వెంకట నారాయణ, రాములు, గోపి, బాలకృష్ణ, రమేష్ గుప్తా, ప్రసాద్, సుబ్బా రావు, చింతకాని రామారావు, భద్రం, కృష్ణ, నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్,పెరుమాళ్ళ విజయ రాజు, ఆర్‌వీఎస్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి

### శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి

**కట్టంగూర్, ప్రభాతవార్త నవంబర్ 27** ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి సి) ప్రకారం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పక పాటించి శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బందికి సహకరించాలని శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి, కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ లు కోరారు. వారు గురువారం రోజు నుండి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా , ఎన్నికల ప్రవర్తనా నియమావళి ( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి సి) ప్రకారం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కట్టంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నామినేషన్ సెంటర్స్ లో నామినేషన్ చేయు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థి తో పాటు ఇద్దరు (1+2) ప్రపోజర్లు మాత్రమే నామినేషన్ కార్యాలయంలోకి అనుమతి.ర్యాలీలు, గుంపులు, కాన్వాయ్ పూర్తిగా నిషేధం.100 మీటర్ల లోపల పార్కింగ్ నిషేధం.అభ్యర్థి ఒక్కరి వాహనానికే అనుమతి. నామినేషన్ సెంటర్ లో మొబైల్ ఫోన్స్, వీడియో రికార్డింగ్ నిషేధం. సౌండ్ బాక్స్, డి జే లు నామినేషన్ కేంద్రం వద్ద పూర్తిగా నిషేధమని, ప్రచార వాహనాలు, మైక్‌సెట్స్ వాడాలంటే ముందస్తు గా స్థానిక ఎమ్మార్వో అనుమతి తప్పనిసరి అని, పార్టీ జెండాలు, బ్యానర్లు, మైక్ సెట్లు



తీసుకురావద్దని, డబ్బు/మద్యం/గిఫ్ట్‌లు కేంద్రానికి తీసుకురాకూ డదని తెలిపారు. అభ్యర్థులు, అనుచరులు శాంతియుతంగా ప్రవర్తించాలని ఉల్లం ఘనపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, ప్రత్యర్థులపై దుష్ప్రచారం, ఉద్రిక్తతకు దారితీసే పోస్టులు పెట్టడం, ఫార్వార్డ్ చేయడం నిషేధం. ।గి చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ రోజు ఎం సి సి మార్గదర్శకాలు, బందోబస్తు నియమాలు, అభ్యర్థులు, కార్యకర్తలు తప్పక పాటించాలని వారు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని లయన్ ఎంజేఎఫ్ జిఈటి ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంభు లింగారెడ్డి అన్నారు. గురువారం కట్టంగూరు మండల కేంద్రం లోని గ్రంథాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యం లో యశోద ఆసుపత్రి, శ్రీ నేత్ర ఆసుపత్రి హైదరాబాద్ సహ కారంతో ఏర్పాటుచేసిన ఉచిత మేగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా వైద్యులు సుమారు 250 మందికి మందికి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, టుడి ఈ కో, బరువు తోపాటు పలు పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్,ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు కడవేరు మల్లికార్జున్,రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, గోషక ఉమాపతి, కార్డియాలజిస్ట్ మనజీర్, కంటి వైద్యనిపునులు చంద్రశేఖర్, జనరల్ వైద్యులు షైనీ, గైనకాలజిస్ట్ మోనిక రెడ్డి, ఆర్థోపెడిక్ వైద్యుడు సూర్య, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ అశోక్ రెడ్డి, కార్డియాలజీ టెక్నాల టెక్నీషియన్ ఉమాదేవి, రమేష్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకాళ భైరవ, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27**



నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని స్ఫూర్తి కాలేజి దగ్గర గురిజ అశోక్ నిర్మాణంచేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా శ్రీకాళ భైరవ, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి,ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో శతాబ్దిక ప్రతిష్ట చార్యులు,సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ శాస్త్రి, అర్చకులు శశిధర్ దీక్షకులు, చోల్లెటి పవణ్ కుమార శర్మల అర్చకత్వంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అఖండ దీపారాధన, దీక్ష కంకణ,గణపతి పూజ, పుణ్యాహవాచనం,నవగ్రహా మండప పూజ,ప్రధాన కలశ స్థాపన, మూల విగ్రహాల అభిషేకం, నూతన పట్టు వస్త్రాలు,హోమం, శ్రీకాళ భైరవ, శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. అనంతరం పూర్ణహూతి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యానం ఆలయం ఆవరణలో అయ్యప్ప స్వామి మాలధరులు, ఆంజనేయ స్వామి మాల ధరలు, భక్తులకు అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వ హించారు. కాళభైరవ, ఆంజనేయ స్వామి విగ్రహాదాత హైద్రాబాద్ వాస్థవ్యాలు నరహరి సురేష్ సంతోషి ప్రతిష కార్య క్రమంలో పాల్గొన్నారు. పూజా కార్య క్రమాలలో గురిజ రామ చంద్రుడు, అండాలు, దండంపల్లి మధు, శైలజ, గురిజక్రాంతి సంధ్య ,గురిజ రాములు రాజేశ్వరి, బండారు లక్ష్మీ, బండారు గణేష్,సందీష్, సైదులు, ఉపేందర్ చారి,అరవింద్ చారి, గురిజ వీరస్వామి, సంతోష్, నాగరాజు,నడింపల్లి శ్రవణ్, అయ్యప్పస్వా ములు, ఆంజనేయ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిప్పర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**తిప్పర్తి నవంబర్ 27 ప్రభాత వార్త** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఈరోజు తిప్పర్తి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి పాశం రాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జుకూరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సుధీర్ గార్ల అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు మహ్మద్ సోహెల్ అన్సారీ మాజీ కో అప్షన్ సభ్యుల సమక్షంలో 30 కుటుంబాలు చేరిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ జాని పాషా, మహ్మద్ షకీల్, ఇస్మాయిల్, జాకటి సుమన్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



## ప్రారంభమైన ఎన్నికల సందడి





**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27** రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది మొదటి విడత ఎన్నికలలో భాగంగా గురువారం నార్కట్పల్లి మండలంలో నామినేషన్ల దాఖలు కార్య క్రమం ప్రారంభమైంది మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఇప్పటి వరకు 47 నామినేషన్లు సర్పంచి పదవికి, వార్డు సభ్యులకు 43 నామి నేషన్లు దాఖలైనట్లు మండల ఎంపీడీవో అధికారి ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన జల సైదులు జాల మంజుల సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేయగా,ఆర్యవైశ్య మహాసభ నాయకుడు బండారు రమేష్ వార్డు సభ్యునిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కార్యక్రమాలలో స్థానిక నాయకులు అభ్యర్థుల అనుచరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష

### మధ్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

### ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య

**నల్గొండ టౌన్ నవంబర్ 27, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురిలో ఒక్కరికి (01) ఒక రోజు జైలు శిక్ష, జరిమానా మరియు మరో ఐదుగురికి జరిమానా నల్గొండ కోర్టు విధించినట్లు నల్గొండ పట్టణ ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య తెలిపారు. నల్గొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఆరుగురు పట్టుబడగా గురువారం కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి (01) ఒక రోజు జైలు శిక్ష మరియు రూ.500/ జరిమానా, మరో ఐదుగురికి కలిపి రూ.4,500/ జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సీఐ తెలిపారు. ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## రైలు నుండి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



చిట్యాల రామన్నపేట రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని ప్రయాణిస్తున్న రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి, గుర్తితెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 11 గంటలకు ముందు సుమారు 40 నుండి 50 సంవత్సరాలుగా గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. మృతుని మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నదని తెలిపారు. మృతుడు 5.5 అడుగుల ఎత్తు, నలుపు రంగు, బట్టతల తెల్ల గడ్డం, తెల్లని అంగి ధరించి స్వచ్ఛభారత్ అని ఇంగ్లీషులో రాసి ఉన్నదనీ, మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. నల్లగొండ రైల్వే స్టేషన్ సూపర్డెంట్ నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని గురించి సమాచారం తెలిస్తే ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ 8712658595 సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## మంత్రి కోమటిరెడ్డి సహకారంతో తిప్పర్తి అభివృద్ధి భాగస్వాములం అవుదాం

**తిప్పర్తి నవంబర్ 27 ప్రభాతవార్త** తిప్పర్తి అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దాం అని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి ఆదేశానుసారంగా బద్దం రజిత సుధీర్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా తీర్మానించడంతో గురువారం తిప్పర్తి గ్రామపంచాయతీలో నామినేషన్ సెట్ వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిప్పర్తి గ్రామ అభివృద్ధితో పాటు మండల అభివృద్ధి చెరవేగంగా పనులు జరుగు తున్నా యని అన్నారు. తిప్పర్తి గ్రామపంచాయతీ అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి సహకారం పూర్తిగా ఉన్నదని ప్రజలకు నిరంతరం ప్రజాసేవ చేసే వ్యక్తిని ఎన్నుకొని భారీ మెజార్టీ ఇవ్వాలని బద్దం రజిత సుధీర్ లు తిప్పర్తి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ సర్పంచ్ గుండా సత్య నారా యణ.జాకటి మోష. పల్లె ఎల్లయ్య. కిన్నెర అంజయ్య. ఆదిమూలం ప్రశాంత్. నలపరాజు శ్రీనివాస్. తండు సతీష్.ఎండి బాబర్ నూకల విజయ్.



## హోరా హోరుగా క్రీడా పోటీలు.



కోదాడ టౌన్ నవంబర్ 27 ప్రభాత వార్త.

స్థానిక సెంట్ జోసెఫ్ సి సి రెడ్డి విద్యానిలయంలో నిర్వహిస్తున్న 19వ పిఎస్ఏ క్రీడా పోటీలలో గురువారం వివిధ విభాగాలలో నిర్వహించిన క్రీడా పోటీలు సాగాయి. ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను బుధవారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించగా రెండవ రోజు పాఠశాల ప్రిన్సిపల్ ఆన్ జ్యోతి క్రీడలను ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వివిధ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడ విభాగాలలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ ఆన్ జ్యోతి మాట్లాడుతూ సలహా క్రీడలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఐక్యతతో పాటు స్నేహభా వం,నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి అన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపించిన క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు సైతం ఉన్నాయన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త

:మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు దరఖాస్తులు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు ఫారాలను మండల పార్టీ అధ్యక్షుడి కి లేదా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమర్పించాలన్నారు. అభ్యర్థులను ఎంపిక చేసే విషయం పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణకు ఆరు క్లస్టర్లు లో స్వీకరణ

మునగాల , నవంబర్ 27, ప్రభాతవార్త :

మండలంలో 22 గ్రామ పంచాయతీల దరఖాస్తుల స్వీకరణ ఆరు క్లస్టర్లతో స్వీకరిస్తున్నట్టు ఎంపీడీవో రమేష్ దీన్ దయ్యాలు తెలిపారు. డిసెంబర్ 14 న రెండవ విడత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు,వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లు స్వీకరించేందుకు 6 క్లస్టర్ గ్రామాల లో ఎన్నికల నామినేషన్ దాఖలు చేసే కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. మునగాల క్లస్టర్ లో కలకోవ,నారాయణ గూడెం, తాడువాయి, మునగాల, గణపవరం క్లస్టర్ లో గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, నేలమర్రి క్లస్టర్లో నేలమర్రి, ఈదుల వాగు తండా, మాధవరం, వెంకట్రాంపురం, ఆకుపాముల క్లస్టర్లో ఆకుపాముల నరసింహాపురం, కోదండరాంపురం, బారఖాతు గూడెం క్లస్టర్ లో బరాకతి గూడెం, కృష్ణానగర్, ముకుందాపురం, రేపాల క్లస్టర్లో, రేపాల, నరసింహుల గూడెం ,జగన్నాధపురం, సీతానగరం, విజ యరాఘపురం, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నవంబర్ 30, డిసెంబరు 1, 2 తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు తమ నామినేషన్లు దరఖాస్తుల ను అందించాలని ఆయన తెలిపారు.

## బాల సాహిత్య భేరికి ఎంపికైన విద్యార్థి.

కోదాడ టౌన్ నవంబర్ 27. ప్రభాత వార్త



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి బాలసాహిత్య భేరి కు ఎంపికైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ గురువారం తెలిపారు. ✓ 10వ తరగతి విద్యార్థి సోమ రమేష్ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో అంతర్జాలం ద్వారా ఈనెల 30న నిర్వహించే బాలసాహిత్య భేరీలో పాల్గొనే అవకాశం లభించిందన్నారు అంతర్జాతీయ బాల రచయితల సమైక్య ఆధ్వర్యంలో కథ,వచనం, గేయం, పద్యం విభాగాలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి రమేష్ కథా విభాగంలో పాల్గొన్నట్లు తెలిపారు.గురువారం పాఠశాలలో రమేష్ ను ఎంఈఓ సలీం షరీఫ్ ఇన్చార్జి మార్కండేయులు ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామపంచాయతీ ఎలక్షన్ నిర్వహణ పై సూచనలు

మునగాల, నవంబర్ 27, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పై అధికారుల కు డిప్యూటీ సీఈవో మండల ప్రత్యేక అధికారి డి శిరీష సూచనలు అందించారు. గురువారం ఎన్నిక నిర్వహణ పై అధికారులకు నిర్వహణ విధుల పై అవగాహన కల్పించారు.ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామాల్లో ఓటర్లను చైతన్యవంతులు చేసి నూరు శాతం ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను చైతన్య వంతం చేయాల్సిన బాధ్యత అధికారుల పై నే ఉందన్నారు. ఎన్నిక ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఆర్ ఐ లు రామారావు ,మంజుల, ఎంపీ ఓ నరేష్ , ఏపీవో శైలజ, ఉపాధ్యాయులు సత్తార్, వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి దహనం వల్ల కలిగే నష్టాలు రైతులు తెలుసుకోవాలి



కోదాడ, నవంబర్ 27, ప్రభాతవార్త:

రైతులు పంట కోసిన తర్వాత పొలాల్లో మిగిలిన వరి గడ్డిని త్వరగా తొలగించుకోవడానికి తగలబెట్టడం సాధారణంగా కనిపించే వ్యవహారం. కానీ ఈ పద్ధతి వల్ల నేలకి, పంటకి, మనుష్యుల ఆరోగ్యానికి భారీ నష్టం జరుగుతుందని చాలా మంది గమనించరని మండల వ్యవసాయ అధికారిని పాలెం రజిని పేర్కొన్నారు గురువారం మున్సిపల్ పరిధిలోని తమ్మరలో రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నేలలోని జీవాలను నాశనం చేసే మంటలు వరి గడ్డి తగలబెట్టినప్పుడు ఉష్ణోగ్రత 300-700 వరకు పెరుగుతుందన్నారు. తీవ్ర వేడి వలన నేలలో సహజంగా ఉన్ననత్రజని కలిపే సూక్ష్మజీవులు,నేలకు పుష్టి తెచ్చే బ్యాక్టీరియా కార్బన్ నిల్వ చేసే జీవాలు అన్నీ నాశనం అవుతాయన్నారు. ఇవే పంట పెరుగుదలకి ప్రధాన ఆధారం. ఇవి నశిస్తే నేల బలహీనమై, పండించే శక్తి తగ్గిపోతుందన్నారు. గడ్డి తగలబెట్టే సమయంలో వచ్చే పొగ వల్ల శ్వాసకోశ సమస్యలు పిల్లలు, వృద్ధుల్లో ఆరోగ్య సమస్యలు, వాతావరణ వల్ల కాలుష్యం కలిగిస్తాయన్నారు. అదనంగా గ్రీన్ హౌస్ వాయువులు పెరిగి వాతావరణ మార్పులకు కూడా దోహదం చేస్తాయని, ఎరువుల ఖర్చు పెరుగుతుందన్నారు. దహనం వలన నేలపై ఉన్న సేంద్రియ పొర పూర్తిగా కాలిపోతుంది. దీని వల్ల నేల కఠినం అవుతుంది.వేళ్ళ లోపలికి వెళ్ళడానికి ఇబ్బంది పడతాయి.పంట పెరుగుదల మందగిస్తుంది.దిగుబడి తగ్గిపోతుంది.గడ్డి తగలబెట్టడం వలన పొలం త్వరగా శుభ్రం అవుతున్నప్పటికీ అది కేవలం తాత్కాలికమన్నారు. దీని వల్ల వస్తున్న నష్టం మాత్రం చాలా సంవత్సరాలు కొనసాగుతూ, నేల బలం తగ్గుతోందన్నారు. రైతులందరూ గడ్డిని దహనం చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్, రైతులు పాల్గొన్నారు.

## పత్తి సాగు పై క్షేత్రస్థాయి ప్రదర్శన

మునగాల ,నవంబర్ 27, ప్రభాతవార్త

:పత్తిలో క్షేత్ర సాయి ప్రదర్శన పై కె వి కే శాస్త్రవేత్త ఆదర్శ్ రైతులకు



అవగాహన కల్పించారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యం లో మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామం లో పత్తి లో అధిక సాంద్రత పద్ధతి సాగు పై క్షేత్ర దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు అవలంబించాలన్నారు. జాతీయ పత్తి పరిశోధనా స్థానం నాగపూర్ వారు, ఎంపిక చేసిన సూర్యాపేట జిల్లా రైతుల ఖాతాలోకి నేరుగా విత్తనాల ఖర్చు అందిస్తుందన్నారు. మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటుక్లోరైడ్ మందు ఖర్చు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి 5000 రూపాయల వరకు రైతు ఖాతాలోకి నేరుగా వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యలు అయిన లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు (నీలం, పసుపు మరియు తెలుపు రంగులు), సోలార్ దీపపు ఎర, వాటిని వాడుకునే విధానములు గురించి రైతులకు పేర్కొన్నారు. ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటు క్లోరైడ్ (చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ మాట్లాడుతూ పత్తి తీత అనంతరం ప్రత్తి కట్టెలను కాల్చకుండ కాటన్ శ్రెడ్డర్ ను ఉపయోగించి ప్రత్తి కట్టెలను ముక్కలుగా చేసుకొని అదే నేలలో కలియదున్నితే నేల యొక్క సారం పెరుగుతుందన్నారు. గులాబి రంగు పురుగు ఉనికి ని కూడా నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, అజిత్ రైతులు బండారి వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి, గడ్డం రమేష్, నాగరాజు, రంగ రావు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త

:బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని ఐసిడిఎస్ నడిగూడెం సెక్టార్ సూపర్ వైజర్ సరిత తల్లిదండ్రులను అన్నారు.గురువారం మండల వ్యాప్తంగా అంగన్ వాడి కేంద్రాలలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు లు నిర్వహించారు. నడిగూడెంలోని 4వ అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలనపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ చిన్నతనంలో పిల్లలకు వివాహాలు చేయరాదని, దీంతో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.బడి ఈడు పిల్లలను బడికి పంపాలని,పిల్లల చదువుపట్ల తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు స్వర్ణ కుమారి,సవిత కొండలమ్మ,, శకుంతల,కవిత, టీచర్లు, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి



నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త :

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు గురువారం నడిగూడెం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమును ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు సమిష్టి కృషితో పని చేసి పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు. అంతా ఐక్యంగా పనిచేసే ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నెలపాలన్నారు. 29 న సూర్యాపేట లో జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యమకారులుఆనంతుల మహేష్ గౌడ్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం శ్రీనివాస్. వందనపు మోహన్ రావు. నాయకులు మేకల గంగరాజు. దున్న ప్రవీణ్.నక్క సైదులు. ఎస్.కె గౌస్. ఎస్కే జలీల్. డీసెంట్, పల్లపు చిన్నులు, డాక్టర్ సైదులు.మండల యూత్ నాయకులు మేకల వీరబాబు. గంటెపంగు సుదీప్. కన్నెబోయిన మురళీకృష్ణ. తంగేల్లి లింగయ్య గునగుంట్ల బుచ్చిరాజు. అమరబోయిన సైదారావు గునగుంట్ల పోతురాజు. శ్రీరాముల శేషు. జూలూరు బాబు. తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఐదు క్లస్టర్లు

నడిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త:

డిసెంబర్ 14 న రెండవ విడత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలో ఎన్నికలు జరిగే 16 గ్రామ పంచాయతీలు, 148 వార్డులకు గాను గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్ లు స్వీకరించేందుకు మండలంలో 5 క్లస్టర్ గ్రామాలను ఎన్నికల నామినేషన్ దాఖలు చేసే కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు అధికారి మల్సూర్ నాయక్ తెలిపారు. నడిగూడెం క్లస్టర్ లో నడిగూడెం, బృందావనపురం వేణుగోపాలపురం గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, కరివిరాల క్లస్టర్ పరిధిలో కరివిరాల, కేశవాపురం,కాగిత రామచంద్రపురం, గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు కరివిరాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో, సిరిపురం క్లస్టర్ పరిధిలో సిరిపురం, వల్లపురం, నారాయణగూడెం, గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు సిరిపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఏక్లాస్ కాన్ పేట క్లస్టర్ పరిధిలో ఈకే పేట,ఈకే పేట తండ,తెల్లబెల్లి, రామాపురం గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఏక్లాస్ ఖాన్ పేట పంచాయతీలో చాకిరాల క్లస్టర్ పరిధిలో చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం గ్రామాలలో పోటీ చేసే అభ్యర్థులు చాకిరాల గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నవం బర్ 30, డిసెంబరు 1, 2 తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయం త్రం 5 గంటల లోపు తమ నామినేషన్లు సమర్పించుకోవాలని తెలిపారు.

## రాఘవాపురం గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన ధరావత్ చిరంజీవి నాయక్



**తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలం జలాల్పురం గ్రామ క్లస్టర్ లో రాఘవాపురం ళ గ్రామ సర్పంచ్ గా ధరావత్ చిరంజీవి నాయక్ నామినేషన్ దాఖాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తూన్న మమ్ములను ప్రజలు అధిక మెజారిటీ తో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తిరుమలగిరి మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**తుంగతుర్తి. నవంబర్ 27. ( ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో శుక్రవ్నార అధికారికంగా నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో చేరారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలలో 23 మంది అభ్యర్థులు సర్పంచి పదవికి నామినేషన్లు మొదటి రోజునే దాఖలు చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళి ప్రకారం నామినేషన్లను స్వీకరిస్తున్నామని ఎంపీడీవో శేష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు అవసరమైన పత్రాలు, అఫిడవిట్, ఫీజులు పూర్తి చేసి సమర్పించాలని సూచించారు.ఎన్నికలలో నిష్పక్షపాతమైన వాతావరణం ఉండేలా పోలీసు అధికారులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు, స్థానిక నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కనువిందు చేసిన గిరిజన మ్యూజియం

**గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి**

**భద్రాచలం ప్రభాత వార్త**



:ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియంలో పాత తరం గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు, వస్తువులు చూపరులకు కనువిందు కలిగేలా ఉన్నాయని గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులు మరియు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఆర్చరీ కోర్టు చాలా బాగుందని కానీ బాణాలు వేయడానికి వచ్చే పర్యాటకులకు చిన్న పిల్లలకు పెద్దలకు వేరువేరుగా కొలతలు పెట్టి స్టేజి రూపంలో కట్టాలని అలాగే చిన్న పిల్లలు బోటింగ్ చేసే కొలను డిజైన్ మార్చాలని అన్నారు. మ్యూజియం సందర్శించడానికి వచ్చే యాత్రికులకు మ్యూజియం ఎంట్రెన్స్ లోనే వివిధ కళాఖండాలతో తోరణం లాంటిది ఏర్పాటు చేయాలని, అలాగే యాత్రికులు బస చేయడానికి సపరేట్ గదిని ఏర్పాటు ఏర్పాటు చేయాలని అన్నారు

## జోరుగా సర్పంచ్ నామినేషన్ ల పర్వంమొదటి రోజే ఊపందుకున్న నామినేషన్లు

**తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా గురువారం తొలి రోజు గ్రామపంచాయతీ సర్పంచ్ ల పదవి నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగింది.ప్రారంభం నుండి మధ్యాహ్నం సమయం దాకా ఎవరూ రాకపోవడంతో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన క్లస్టర్లన్నీ నిర్మాణనుష్యంగా కనిపించాయి. మధ్యాహ్నం మూడు గంటల తరువాత కొంత సందడి వాతావరణం నెలకొన్నాయి. నామినేషన్ల స్వీకరణలో బండ్లపల్లి 01,మామిడాల 03,కోక్య నాయక్ తండ 03,వెలిశాల 02,జలాల్పురం 01,రాఘవపురం 02,గుండెపురి 05 సర్పంచ్ నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, వార్డు సభ్యులకు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో లాజర్ తెలిపారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. గురువారం తొలి రోజు మంచి శుభ ముహూర్తం చూసుకొని సర్పంచ్ అభ్యర్థులు కొట్యా తండా నుండి తొడుసు శ్రీను,వెలిశాల నుండి కుంభం మంజుల సతీష్ గౌడ్,మామిడాల నుండి గజ్జి లింగయ్య యాదవ్,గుగులోతు ప్రేమ్ ప్రసాద్ రాఘవపురం నుండి ధరావత్ చిరంజీవి నాయక్ తోపాటు పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. సర్పంచ్ నామినేషన్లకు శుభారంభం ఆశావాహులతో కిక్కిరిసిన క్లస్టర్ కార్యాలయాలల్లో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కావడంతో ఆశావాహుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నాలుగు క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ సాగింది. తొలి రోజు శుభ ముహూర్తం చూసుకొని పలువురు సర్పంచ్ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కుటుంబ సభ్యులు,అనుచరులు,గ్రామస్తుల హర్షాతిరేకంలో కేంద్రాలు కిక్కిరిసిపోయాయి.నామినేషన్ల ప్రారంభ దశలోనే ఉన్న ఉత్సాహం, రానున్న రోజుల్లో పోటీ మరింత వేడెక్కనుందనే సంకేతాలిస్తున్నట్టు అధికారులు అభిప్రాయపడ్డారు తొండ క్లస్టర్లు ఒక్క నామినేషన్ కూడా రాలేదు. శోచనీయం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎప్పటికప్పుడు నాలుగు కష్టాలలో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిని కొనసాగించాలి

**తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త.**

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పొన్న కైలాస్ నేతను అధ్యక్ష బాధ్యతల నుండి తొలగించాలని నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్లు భవనాల శాఖమంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి లెటర్లు రాసి వారిపై ఒత్తిడి తీసుకురావడం ఇది మంచి పద్ధతి కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు అన్నారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ పోన్న కైలాస్ నేత విద్యార్థి నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక భూమిక పోషిస్తూనే, పద్మశాలి సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేసిన నాయకుడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో అవకాశాలు దక్కుతాయని, ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వాల లో చెమటలు పుట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా ,పార్టీ కోసం, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి రావడం లో తన రక్తాన్ని చెమటగా మార్చుకొని పార్టీ అధికారంలోకి తీసుకొని రావడంలో విశేషంగా కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నాయకుడు పోన్న కైలాస్ నేత అని అన్నారు. పార్టీ కోసం, కుటుంబ బాధ్యతలను, తన యొక్క జీవితాన్ని, సమయాన్ని త్యాగం చేసిన పొన్న కైలాస్ నేత ను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలనుంచి తొలగించాలన్న నిర్ణయాన్ని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉపసంహరించుకోని బడుగు బలహీన వర్గాల పక్షపతిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ నాయకులు పద్మశాలి సంఘం నాయకులు తుమ్మ చంద్రమోళి, చింతకుంది మురళి, చింతకింది సోమనారాయణ, వంగరి బ్రహ్మం,మూడ వెంకన్న, మద్దూరి రాములు, ఎలే అంజయ్య, పొన్నం వెంకటనారాయణ, గంజి ప్రవీణ్, చింతకింది నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య దీపారాధనకు నూనె అందజేసిన భక్తులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27**



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవస్థానంలో నిత్య దీపారాధన కోసం 15 కేజీల నువ్వుల నూనెను బుధవారం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామికి అందజేశారు పట్టణ వాస్తవ్యులు బండారు రాంబాబు రాజ్యలక్ష్మి ౹ దంపతులు. మండలం కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం, పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాల స్వామి దేవాలయంలో నిత్య దీపారాధనకు 15 కేజీల నూనె డబ్బాలను, వేణుగోపాల స్వామి దేవాలయంలో నిత్యం ఆచరించే కల్యాణోత్సవాలు, సుదర్శన హోమం లలో పాల్గొనే భక్తులు కూర్చునేందుకు వీలుగా స్టూళ్లు, నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ప్రతిరోజు మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుపేదలకు, బాటసారులకు, అన్న దానమునకు, దాతృత్వం అందజేసి పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జీవితాలలో ఎంతో ముఖ్యమైనటువంటి జన్మదినోత్సవాలు,వివాహ వార్షికోత్సవాలు వంటి పలు విశేషమైన రోజులలో అనవసరపు ఖర్చులు చేయకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అమితమైన ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించి వేదాశీస్సులు అందించారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్టా



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27 నార్కెట్పల్లి**

పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అర్చకుల వేదమంత్రోచరణల మధ్య గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టా కార్యక్రమాలలో భాగంగా తెల్లవారుజాము నుండే జపాది హోమములు, ఆలయ పరివార దేవతా హోమములు, గర్తాన్యాసం, రత్నాన్యాసం, యంత్ర ప్రతిష్టాపన, శ్రీ శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి పంచలోహ విగ్రహ దివ్యమూర్తి ప్రతిష్ట మహోత్సవములు హయత్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధర్మపీఠం పడకండ్ల వెంకటాచార్య గురుకుల్, ఆలయ చైర్మన్ వెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి చేతుల మీదుగా వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్టాపన జరగడం ఎంతో హర్షనీయమని భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ప్రతిష్టాపన మహోత్సవముల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములను దంపతుల చేత ఆచరింపజేశారు. మధ్యాహ్నం అయ్యప్ప మాల ధరలకు, హనుమాన్ మాల ధరలకు, భక్తులకు,పట్టణానికి చెందిన బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ ధనలక్ష్మి ౹, మురారి శెట్టి హరీష్ దివ్య ల దాతృత్వంతో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో ధన రూపేన, వివిధ రకముల విరాళముల రూపంలో సహకరించిన భక్తులందరికీ ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.కార్యక్రమాలలో ఆలయ ప్రధాన అర్చకులు వై నాగేశ్వర శర్మ,ధర్మకర్తలు గడ్డం శివరాం కుమార్ గురు స్వామి, పుల్లెంల శ్రీనివాసులు గురు స్వామి , రాపర్తి మోహన్ స్వామి, పెరుమళ్ళ రవి స్వామి, బూరుగు సంతోష్ స్వాములు, దాతలు, భక్తులు, మాల ధరలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్టాండ్ సమీపంలో గల వైన్స్ ను ఊరి చివరకు ఏర్పాటు చేయాలి

**చండూరు ", 27 నవంబర్, ప్రభాతవార్త:**

మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇండ్ల మధ్యలో ఉన్న వైన్స్ షాపులను ఊరి చివరకు మార్చాలని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎ ల్ మల్లేశం కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో గల రెండో వార్డులోని బస్టాండుకు సమీపంలో ఉన్న వైన్స్ వలన చుట్టుపక్కల కాలనీవాసులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది అని , అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రైవేటు పాఠశాలలు ఉండటం వలన పాఠశాల విద్యార్థులు , విద్యార్థినిలకు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతున్నట్లు వినతి పత్రం తో తెలియజేసినట్లు తెలిపారు. సాయంత్రం వివిధ పాఠశాలలు విడిచిపెట్టగానే ఆ వైన్స్ లో మద్యం సేవించిన వారు విద్యార్థులని, మహిళలను చూడకుండా మూత్ర విసర్జన చేయుచున్నట్లు తెలిపారు దీనివలన తీవ్ర ఇబ్బంది



ఏర్పడుతుందని అన్నారు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న వైన్స్ ను ఊరు చివరన పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. అధికారులు స్పందించకుంటే మహిళలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ కాలపు ఆంజనేయులు , పగిళ్ల పవన్ , పగిళ్ల ప్రశాంత్ , నాగిళ్ల నరేష్ , బోడ సాయి , కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ మల్లేశం : చండూరు మున్సిపల్ లో గల రెండవ వార్డుకు చెందిన కాలనీవాసులు బస్టాండ్ సమీపంలో ఉన్న వైన్స్ ను ఊరించే వరకు మార్చాలని ఇచ్చిన వినతిపత్రం పై తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం వైన్స్ ఉన్న ప్రాంతానికి వెళ్లి అక్కడ ఉన్న వైన్స్ నిర్వహణ గారితో మాట్లాడి తక్షణమే వైన్స్ మార్చాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు వెంటనే వైన్స్ నిర్వాహకులు గ్రామపంచాయతీలో ఎలక్షన్స్ ఉన్నందున ఒక నెల రోజులు గడువు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఒక నెల తరువాత ఊరి చివర వైన్స్ కు ఏర్పాటు చేసుకుంటామని తెలిపినట్లు ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు.

## కాసాల జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**చండూరు ,27 నవంబర్, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి, ఆయన సతీమణి చరణ్య తో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులు చూసి, ఆయన నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయం చేసుకొని చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాసాల జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి చరణ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కట్టేకోల రామేశ్వర్ రావు లు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి తో పేదలకు ఆర్థిక తోడ్పాటు

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త :**



సీఎం సహాయ నిధి పేద ప్రజల కు ఎంతో మందికి ఉపయోగ పడుతూ ఆర్థిక తోడ్పాటు అంది స్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గౌడ సొసైటీ పట్టణ అధ్య క్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్ లు అన్నా రు. గురువారం హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని 17 వ వార్డు కు చెందిన గుండె సంబంధిత సమస్యలతో ఇటీవల మృతి చెందిన దివంగత దొంతగాని సోమయ్య గౌడ్ కుటుంబానికి మంజూరైన సీఎం సహాయ నిధి రూ 60 వేల చెక్కును భార్య కనకమ్మకు స్థానిక నాయకులతో కలిసి వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహ కారం తో ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పథకం ద్వారా ఆర్థిక ఆసరా చేయూత అందుతుందని తెలి పారు. ఈ కార్యక్రమం లో నాయ కులు కోల మట్టయ్య, బాలబో యిన సత్యనారాయణ, కుక్కడ పు రామకృష్ణ, దొంతగాని నగేష్, సైదులు, సాయి, కోలా సత్యనా రాయణ సైదులు, మట్టపల్లి తది తరులు పాల్గొన్నారు

## బాయిల్డ్ రైస్‌మిల్ లో బూడిదపడి కార్మికులకు గాయాలు







**హుజూర్‌నగర్ క్రైమ్, నవంబర్27, ప్రబాతవార్త:**

బాయిల్డ్ రైస్ మిల్ లో బూడిద పడి నలుగురు కార్మికులకు గాయాలు అయిన ఘటన గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. బాదితులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం లోని శ్రీరంగపురం గ్రామానికి చెందిన కొంత మంది కూలీలు మిర్యాలగూడరోడ్ లోని సాయిబాలాజీ ఫారబాయిల్డ్ రైస్‌మిల్ లో కాలిన వరిపొట్టు బూడిదని లారీలో లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వేడిగా ఉన్న బూడిద ఒక్క సారిగా కూలీలపై పడింది. వీరిలో సాతినేని దుర్గ, షైక్ ఫిరోజ్, షేక్ జాన్ భీ, షైక్ మదార్ ల శరీరం మీద పడటంతో వారికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయాలైన వారిని పక్కనే ఉన్న కార్మికులు 108 కి సమాచారమిచ్చి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం షైక్ ఫిరోజ్ ను మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి, సాతినేని దుర్గ ను మొదట సూర్యాపేట, ఖమ్మం అక్కడినుంచి హైదారాబాద్ నిమ్స్ కు తరలించారు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. బూడిద లోడ్ చేసే సమయంలో రక్షణచర్యలు తీసుకోలేదని, పట్టణంలోని రైస్ మిల్లుల్లో పలు మార్లు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

## మండలంలో సగం వరకు సమస్యత్మక గ్రామాలే

**రాజాపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:**

రాజపేట మండలంలోని 23 గ్రామపంచాయతీలలో దాదాపు సగం వరకు 10 గ్రామపంచాయతీలు సమస్యాత్మక గ్రామాలుగా గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గుర్తించారు. గురువారం పోలీసుల వివరాల ఆధారంగా ఎంపీడీవో నాగవేణి సమస్యాత్మక గ్రామాలను వివరించారు. రఘునాథపురం, చల్లూరు, దూది వెంకటాపురం, నమిల, రాజాపేట, పాముకుంట, బొందుగుల, రేణిగుంట, బేగంపేట, కాల్వపల్లి గ్రామాలు సమస్యత్మక గ్రామాలని తెలిపారు.

## సైదులు మృతి పార్టీకి తీరని లోటు.

**.హుజూర్ నగర్ రూరల్ ,నవంబర్ 27, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యుడు ఆవుల సైదులు మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. గురువారం బూరుగడ్డలో నిర్వహించిన సైదులు అంతిమయాత్రలో ఆయన నివాళులు అర్పించారు. సైదులు చిన్నతనం నుండి ఎర్రజెండా చేత పట్టి పేదల పక్షాన పోరాడుతూ వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యల పైన నిరంతరం పోరాటం చేసినటువంటి నాయకుడన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి ,దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, మీగడ రాములు, తంగిళ్ళ వెంకటచంద్ర, చందాల బిక్షం, సిద్దిల వెంకటయ్య, వెల్లంశెట్టి వీరస్వామి, వెంకటరెడ్డి, గోపరాజు ,వెంకట్ నారాయణ, నీలమ్మ పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**గట్టుప్పల్ ప్రభాతవార్త**



గట్టుప్పల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు సమర్పించే సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్సై సంజీవ రెడ్డి సూచించారు. నామినేషన్ దాఖలు చేసేటప్పుడు అభ్యర్థి తన వెంట గరిష్టంగా ఇద్దరు వ్యక్తులను మాత్రమే రిటర్నింగ్ అధికారిని కలిసి వెళ్లాలని స్పష్టం చేశారు. పోలీసుల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా ముగియాలని సంజీవ రెడ్డి కోరారు. ఎన్నికల ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందుగానే పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే వారు ఎవ్వరైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎస్సై హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు సహించే ప్రసక్తే లేదు

**గట్టుప్పల్: ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అక్రమాలు జరిగినా మాత్రం కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డీటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గ ం ం ం వా ం ం గట్టుప్పల్‌లో ఆయన మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొందరు నిర్వాహకులు రైతుల వద్ద నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఆరుగాలం చెమటోడ్చి పంట పండించిన రైతులను దోచుకోవాలనే ప్రయత్నం ఎవరు చేసినా, వారి పట్ల కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడానికీ వెనుకాడబోమని హెచ్చరించారు. రైతుల న్యాయం కోసం పౌర సరఫరాల శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తుందని రఘునందన్ స్పష్టం చేశారు.

## మండలంలో నామినేషన్ దాఖలు

**చండూరు రూరల్, 27 నవంబర్, ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా ,వార్డ్ అభ్యర్థులుగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పుల్లెంల గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా 03, వార్డ్ అభ్యర్థులుగా 02, కొండాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా 02, నే ర్మట సర్పంచ్ అభ్యర్థులుగా 01, ఇడి కూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా 02, తుమ్మల పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా 02, వార్డ్ అభ్యర్థులుగా 02, ధోని పాముల గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా 05 ,వార్డ్ అభ్యర్థులుగా 05, తిమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచి అభ్యర్థులుగా 02, జోగు గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా 03, వార్డ్ అభ్యర్థులుగా అభ్యర్థులుగ 06, కస్తాల వార్డు అభ్యర్థులుగ 01, పడమటి తాళ్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా 01 , గుండ్రపల్లి వార్డు అభ్యర్థిగా 01, చామల పల్లి సర్పంచ్ అభ్యర్థులుగా 02, వార్డ్ అభ్యర్థిగా 01, చొప్పరి వారి గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా 02, వార్డు అభ్యర్థిగా 01, దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

## నియమ నిబంధనలను పాటించాలి

## ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సాధారణ పరిశీలకురాలుగా నల్గొండ జిల్లాకు నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కోర్రా లక్ష్మి గురువారం నల్గొండ జిల్లాలో మొదటి విడత నామినేషన్లు స్వీకరిస్తున్న మండలాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన అనంతరం నార్కెట్ పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన నార్కెట్ పల్లి క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ నామినేషన్లు వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఇస్తున్న సూచనలు, సలహాలు ,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక నామినేషన్లు స్వీకరించే గదిని ,ఏర్పాట్లను, నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియమ నిబంధనలను పాటించాలని, ముఖ్యంగా గజిట్ ను తప్పనిసరిగా అనుసరించాలని చెప్పారు. నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థులకు ఖర్చులు, ఇతర పూర్తి వివరాలను తెలియజేయాలని అన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు, వంద మీటర్ల పరిధిలో తీసుకోవాల్సిన చర్యలు,



తదితర అంశాల పై వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశించిన మేరకు నిర్దే శించిన సమయంలో నామినేషన్లను స్వీకరించాలని ,ఎన్నికలలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలని కోరారు. పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పారితోషికం గురించి తెలియజేయాలని, దీనివల్ల గ్రామపంచాయతీలకు లాభం జరగడమే కాకుండా, గ్రామాలలో పోటీ తత్వం లేకుండా ఐక్యత భావంతో ఉండేందుకు మంచి అవకాశం ఉందని అన్నారు . స్థానిక సంస్థల ఇంచార్జ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి,జిల్లా అబ్జర్వర్ల నోడల్ అధికారి ,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ , స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్,ఆర్ ఐ తరుణ్,ఎం పి ఓ సుధాకర్,ఈవో సుభానుద్దీన్ తదితరులు పరిశీలకుల వెంట ఉన్నారు.




# ఖమ్మంలో బీసీ రిజర్వేషన్ల బహుజన మహాసభ కరపత్రం ఆవిష్కరణ

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుగుడు రవి యాదవ్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 27** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సభ నవంబర్ 28వ తేదీన పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక ఖానాపురం హవేలీ ఖమ్మం జిల్లాలో జరిగే బీసీ రిజర్వేషన్ల చరిత్ర అంశంపై బహుజన మహాసభ.(తీలీళీ) ఆధ్వర్యంలో జరిగే సభ కరపత్రమును నకరికల్లు నియోజకవర్గం లోని స్థానిక బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష పార్టీలు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలోపు 42 రిజర్వేషన్స్ను ఇస్తామని చెప్పి చెప్పకుండానే నిండు అసెంబ్లీలో తీర్మానం చేసి అగ్రకుల పాలక పక్ష పార్టీలు బీసీలు బీసీలను మోసం చేసినారు అందుకోసం అన్ని బీసీ ప్రజలు పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు కుల ప్రజాస్వానికి సంఘాలు వర్గ సంఘాలు అన్ని ఒకతాటిపైకి వచ్చి ఒక సుదీర్ఘమైన పోరాటం ద్వారానే కుల జనాభా దామాషా ప్రకారం మేమెంత మంది మాకంత వాటాకై ఉద్యమించాలని చట్టసభలలో విద్యా ఉద్యోగ వైద్యం దేశ సంపద ప్రైవేట్ రంగాలలో సమస్త సామాజిక రంగాలలో రిజర్వేషన్స్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుగుడు రవి యాదవ్ .మేడిపల్లి సైదులు. నాయి బ్రాహ్మణ సంఘం నకరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబీసీ జాతీయ అధ్యక్షులు కారింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# కేతేపల్లి పోలీస్ స్టేషన్లో జాతీయ క్షయ నిర్మూలన ఎక్స్ రే శిబిరం

## మండల వైద్య అధికారి డాక్టర్ అర్చన




**కేతేపల్లి ప్రభాతవార్త నవంబర్ 27** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి,మరియు జిల్లా క్షయ నివారణ అధికారి నల్లగొండ ఆదేశానుసారం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేతేపల్లి పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బందికి జాతీయ క్షయ నిర్మూలన ఎక్సరే శిబిరాన్ని నిర్వహించటం జరిగింది.ఈ శిబిరం నందు వైద్యాధికారి డాక్టర్ అర్చన మాట్లాడుతూ క్షయ రహిత తెలంగాణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని క్షయ వ్యాధి లక్షణాలు ఎడతెరపి లేని దగ్గు,జ్వరం,ఆయాసం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం, ఛాతీలో మంట వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్టయితే క్షయ వ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలని ఒక వేళ నిర్ధారణ అయితే మందులు వాడి పూర్తిగా నిర్మిలించ వచ్చునని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఆరు నెలలు పాటు మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది ఇతరులకు వ్యాప్తి చెందదని కావున సకాలంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 19 మంది పోలీస్ లకు ఎక్సరే లు తీయటం జరిగింది.కార్యక్రమంలో ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అందరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాని పరిరక్షించుకోవలసినదిగా ప్రతిరోజు వ్యాయామం,యోగ చేయవలసినదిగా తెలపటమైనది.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో జగదీశ్వర్ రెడ్డి,సూపర్ వైజర్ మేరీ,ఎస్ టి ఎస్ రామకృష్ణ,ఎస్ టి ఎల్ ఎస్ సైదులు,ఆయుర్వేద ఫార్మాసిస్ట్ నర్సింహా రెడ్డి,లీబీలిశి ఉమేష్,ఆరోగ్య కార్యకర్తలు రుక్మా రెడ్డి,సావిత్రి,పోలీస్ సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# తొలి రోజు మందకొడిగా నామినేషన్లు

## సర్పంచ్ స్థానాలకు 33 వార్డు స్థానాలకు 29నామినేషన్లు

**కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త,** తెలంగాణ రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజైన గురువారం కట్టంగూర్ మండలంలో మందకొడిగా సాగింది. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీ ల సర్పంచులు, 206 వార్డు స్థానాలకు నామినేషన్ల దాఖలు కోసం మండలంలో 8 నామినేషన్ల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి రోజున నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగినట్లుగా కనిపించింది. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలై ఉండడంతో మొదటి రోజున కేంద్రాల వద్ద అంతగా సందడి కనిపించలేదు. 22 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను గురువారం 33 నామినేషన్లు దాఖలు కాగా 206 వార్డు స్థానాలకు 29 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాల వారీగా సర్పంచ్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు... ఐటి పాముల మూడు, భాస్కర్లబాయి ఒకటి, బొల్లేపల్లి నాలుగు, దుగ్గినెల్లి ఒకటి, ఈదులూరు 3, ఎ ర్సానిగూడెం 3, ఇస్మాయిల్ పల్లి 4, కలిమర రెండు, కురుమర్తి ఒకటి, మునుకుంట్ల రెండు, ముత్యాలమ్మ గూడెం రెండు, నల్లకుంటబోలు ఒకటి, నారెగూడెం ఒకటి, పామన గుండ్లకు ఒకటి, పందెనపల్లికి ఒకటి, పరడా కు మూడు, పిట్టంపల్లికి ఒకటి చొప్పున సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు



వేశారు. జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కట్టంగూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ దాఖలు కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మండల అభివృద్ధి అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు నామినేషన్ కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. నకిరేకల్ రూరల్ సీఐ జి కొండల్ రెడ్డి, స్థానిక ఎస్సై మునుగోటి రవీందర్ ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27**

ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి సి) ప్రకారం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పక పాటించి శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు నార్కెట్పల్లి సిఐ,ఎస్ఐ.గురువారం రోజు నుండి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా , ఎన్నికల ప్రవర్తనా నియమావళి ( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి సి) ప్రకారం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నామినేషన్ సెంటర్స్ లో నామినేషన్ చేయు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థి తో పాటు ఇద్దరు (1+2) ప్రపోజర్లు మాత్రమే నామినేషన్ కార్యాలయంలోకి అనుమతి. ర్యాలీలు, గుంపులు, కాన్వాయ్ పూర్తిగా నిషేధం.100 మీటర్ల లోపల పార్కింగ్ నిషేధం.అభ్యర్థి ఒక్కరి వాహనానికే అనుమతి. నామినేషన్ సెంటర్ లో మొబైల్ ఫోన్స్, వీడియో రికార్డింగ్ నిషేధం.సౌండ్ బాక్స్, డి జే లు నామినేషన్ కేంద్రం వద్ద పూర్తిగా నిషేధము.ప్రచార వాహనాలు, మైక్సెట్స్ వాడాలంటే ముందస్తుగా స్థానిక ఎమ్మార్వో అనుమతి తప్పనిసరి. పార్టీ జెండాలు,బ్యానర్లు, మైక్ సెట్లు తీసుకురావద్దని,డబ్బు/మద్యం/గిఫ్ట్లు కేంద్రానికి తీసుకురాకూడదని తెలిపారు.అభ్యర్థులు, అనుచరులు శాంతియుతంగా ప్రవర్తించాలని ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, ప్రత్యర్థులపై దుష్ప్రచారం, ఉద్రిక్తతకు దారితీసే పోస్టులు పెట్టడం మరియు ఫార్వార్డ్ చేయడం నిషేధం. ।గి చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ రోజు ఎం సి సి మార్గదర్శకాలు, బందోబస్తు నియమాలు, అభ్యర్థులు మరియు కార్యకర్తలు తప్పక పాటించాలని వారు తెలిపారు.

# దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27** నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలకు గురు వారం శంకుస్థాపన చేశారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త యాద వెంకన్న సునీత దంపతుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభం ప్రతిష్ట,దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ అభివృద్ధి కార్యక్రమాలకు వారి కుమారుడు సచిన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న యాద వెంకన్న సునీత దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు గుండెపుడి జానకి రామ శర్మ అర్చకత్వంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పసునూరి శ్రీనివాసులు, పసునూరి దయాకర్, పసునూరి రమేష్, శ్రీ వారిజాల వేణుగోపాల



స్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,దోసపాటి కోటయ్య, అమరవాది రాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు

**సోషల్ మీడియా పై ప్రత్యేకంగా ఏర్పాట్లు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్ 27** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో నామి నేషన్ కేంద్రాల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛ నీయ సంఘటన చోటు చేసుకోకుండా పకడ్బందీగా బందోబస్తు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామి నేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరి గేలా అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు,ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే సోషల్ మీడియా పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, ప్రత్యర్థులపై దుష్ప్రచారం, ఉద్రిక్తతకు దారితీసే పోస్టులు పెట్టడం మరియు ఫార్వార్డ్ చేయడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల సెంటర్స్ లో నామినేషన్ చేయు అభ్యర్థులు ఈ క్రింది సూచనలు పాటించాలని. అభ్యర్థి తో పాటు ఇద్దరు (1+2) ప్రపోజర్లు మాత్రమే నామినేషన్ కార్యాలయంలోకి అనుమతి. ర్యాలీలు, గుంపులు, కాన్వాయ్ పూర్తిగా నిషేధం. 100 మీటర్ల లోపల పార్కింగ్ నిషేధం. అభ్యర్థి ఒక్కరి వాహనానికి మాత్రమే అనుమతి. నామినేషన్ సెంటర్ లో మొబైల్ ఫోన్స్, వీడియో రికార్డింగ్ నిషేధం. సౌండ్ బాక్స్, దీరి లు నామినేషన్ కేంద్రం వద్ద పూర్తిగా నిషేధము. ప్రచార వాహనాలు, మైక్సెట్స్ వాడాలంటే ముందస్తుగా స్థానిక లీళివీ అనుమతి తప్పనిసరి. పార్టీజెండాలు, బ్యానర్లు, మైక్ సెట్లు తీసుకురావద్దు. డబ్బు/మద్యం/ గిఫ్టు కేంద్రానికి తీసుకురాకూడదు. అభ్యర్థులు ఫాలోవర్లు శాంతియుతంగా ప్రవర్తించాలి ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నామినేషన్ రోజు లీదిది మార్గదర్శకాలు, బందోబస్తు నియమాలు అభ్యర్థులు మరియు కార్యకర్తలు ఖితప్పక పాటించాలి."

# కొర్ర లక్ష్మీకి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. నవంబర్ 27**





రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు నల్గొండ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగా నియ మితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మికి వివరించారు. గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్గొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలకురాలుకు వివరిస్తూ మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మండలాలు, నామినేషన్ల ఏర్పాట్లు, ఆర్వో, ఏ ఆర్వోల నియామకం, సిబ్బంది, ర్యాండమైజేషన్, శిక్షణ, సూక్ష్మ పరిశీలకుల నియామకం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అన్ని వివరాలను తెలియజేశారు. అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎన్నికల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర నివేదికలను ఎప్పటికప్పుడు టి పోల్ ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. అదే విధంగా సూక్ష్మ పరిశీలకుల నియామకానికి సంబంధించిన వివరాలను, పోలింగ్ కేంద్రాలు, సౌకర్యాలు తదితర వివరాలను అనంతరం ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ లతోకలిసి నార్కెట్ పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని, అనంతరం చిట్యాల మండలం, వెలిమినేడులో గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామినేషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాపీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్ లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ ఓ గదులను, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లాకు గ్రామపంచాయతీ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ఆదిత్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,జిల్లా అబ్జర్వర్ల నోడల్ అధికారి ,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,తదితరులు పరిశీలకుల వెంట ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా కేంద్రం ఎం .సీ .ఎం.సీ. కేంద్రాలు ప్రారంభం

**ఇంచార్జ్ అందరూ కలెక్టర్ నారాయణ అమిత్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 27** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరిగే నల్గొండ, చండూరు డివిజన్లలో మొదటి రోజు నామినేషన్లు ప్రశాంతంగా ముగిసినట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. గురువారం అయన గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్క రించుకొని నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రం, ఎమ్ సి ఎం సి కేంద్రాలను రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ మొదటి విడత నల్గొండ, చండూరు డివిజన్లోని 14 మండలా లలో 318 గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్లను స్వీకరించడం జరిగిందని తెలిపారు .రెండవ విడతన 10 మండలాలలోని 252 గ్రామపంచాయతీలకు ఈ నెల 30 న, మూడవిడతన 9 మండలాల్లో 269 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 3 న నామినేషన్లను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వ హించేందుకు పిఓ,ఏపిఓలకు శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరిగిందని, 285 రూట్లు, 177 మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని, అలాగే పోలింగ్ సిబ్బందిని, అవసరమైన వాహనాలు, బ్యాలెట్ పేపర్లు ,అన్ని రకాల సామాగ్రిని సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఎన్నికలపై సమీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని వెల్లడించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సక్రమ నిర్వహణకు అన్ని అంశాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఏ పి ఆర్ ఓ భీమేష్, ఎస్ ఏ. శ్రీనివాసులు, ఆర్ ఏ యాదయ్య, తదితరులు ఉన్నారు.




# బాల్య వివాహాల నిర్మూలనకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**: సి. డబ్ల్యూ. సి .మరియు ఐ .సి. డి. ఎస్ ఆధ్వర్యంలో**

**ఆశ్రిత ప్రోగ్రాం**

**నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి**



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 27** జిల్లా లీశి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్గొండ పట్టణ కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దిజూది మరియు ıదిదీళీ బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలన కై కృషి చేయాలని అలాగే బాలల హక్కుల ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలియజేస్తూ, బాల్యవివాహాల నిరోధం కోసం ఏర్పాటుచేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా, బాల్య వివాహాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని18 సంవత్సరాల లోపు అమ్మాయిలకి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్యంలో వివాహాలు చేసుకోవడం ద్వారా కలిగే నష్టాల పైన అవగాహన కల్పించారు. పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించటం జరిగింది. , పరిసరాలలో ఎవరైనా బాల్యవివాహాలు చేస్తున్నట్లు ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. అనంతరం బాలల హక్కులను కాపాడడం, బాల్య వివాహాలను అరికట్టడం పై విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, దిజూది చైర్మన్ కృష్ణయ్య, ıదిదీళ్ళీ గణేష్ పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు**

**చింతపల్లి (పి.ఏ.పల్లి) నవంబరు 27ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి పోలే వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఉజ్జీని యాదగిరిరావు హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా సీపీఐ పార్టీ తరఫున ప్రతి గ్రామ గ్రామాన సర్పంచి, వార్డ్ మెంబర్లలో నామినేషన్లు వేసి పోటీ చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, మండల కార్యవర్గ సభ్యులు పల్లెపు లక్ష్మయ్య, వేముల బుచ్చయ్య, మల్లోజు శేఖరాచారి , షేక్ శంశోద్దీన్, మండల కౌన్సిల్ సభ్యులు కంబాలపల్లి లక్ష్మయ్య, ముస్కు వెంకటయ్య, వర్కాల నరసింహా, వెంకటయ్య, నేతాల్ల సైదులు, ఇద్ది రాములు, యాచారపు శ్రీశైలం, కానూరు వీరయ్య, ఐతపాక సైదులు, గనిపెల్లి జితేంద్ర, మిడిదొడ్డి రామకృష్ణ, చేపూరి వెంకటేష్, సురుగురి యాదయ్య, జల్లెల వెంకటయ్య, ఉద్దటి నరసింహా, బచ్చనమోని వెంకటయ్య, మెరుగు సత్తయ్య, పల్లపు లక్ష్మయ్య, గ్యార పరశురాములు, రామాచారి, వర్కాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.....



## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలుకు ప్రాధాన్యమివ్వాలి

**భువనగిరి రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త**

:భువనగిరి పట్టణంలోని స్థానిక జంకానా గూడా చౌరస్తా నందు హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వరల్డ్ టైక్వాండో అకాడమీకి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు నేటి సమాజానికి అవసరమని ఆత్మరక్షణలో భాగమైన తైక్వాండో క్రీడలు శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవుతారని సరైన ఆహారపు అలవాట్లను కూడా అలవాటుగా చేసుకోవాలని సూచించారు. అకాడమీ నిర్వాహకులు హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అకాడమీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాస్టర్ గుర్రం కృష్ణ




మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా సర్టిఫికెట్స్ విద్య, ఉద్యోగాలలో ఎంతగానో ఉపయోగపడతాయని తల్లిదండ్రులకు దిశనిర్దేశం చేస్తూ భవిష్యత్తు తరాలకు తైక్వాండో క్రీడ ఎంతో ఉపయోగపడుతుందని, జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టైక్వాండో మాస్టర్ లు ,తల్లిదండ్రులు, టైక్వాండో క్రీడాకారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని విస్మరిస్తే చర్యలు తప్పవు

**కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్.**

**.యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**




ఎన్నికల ప్రవర్తన నియమావళిని విస్మరిస్తే వాదులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచే ప్రసక్తే లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం .హనుమంతరావు హెచ్చరించారు .ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొదటి విడతగా 6 మండలాల్లో 153 గ్రామ సర్పంచులు 1286 వార్డులు నెంబర్ల లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ,అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయితీ రిటర్నింగ్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్ వేసే సమయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలనితెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థి కొత్తగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని, వారి ఎన్నికల ఖర్చు మొత్తం ఆ ఖాతా నుంచే జరపాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో మొదటి విడత ఎన్నికల విధుల్లో పాల్గొనే ఆర్వోలకు, ఏఆర్వోలకు, సిబ్బందికి శిక్షణ తరగతులు పూర్తి అయ్యాయని తెలిపారు. రెండో విడతలో పాల్గొనేవారికి గురువారం నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు . గ్రామాల్లోని ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా వారందరికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు .జిల్లాలోని ప్రజలందరూ కూడా ఎన్నికల కోడ్ లోని నియమ నిబంధనలుపాటించాలన్నారు .రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలో కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.సర్పంచ్ , వార్డు సభ్యుల పదవులను వేలం ద్వారా దక్కించుకోవాలని చూసిన , ప్రయత్నించిన బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీల్లో, 3704 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. 593 పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికల్లో నిర్వహించే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 3 విడతల్లో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఐదు లక్షల 32,240 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా అందులో రెండు లక్షల 64వేల577 మంది పురుషులు, రెండు లక్షల 67వేల661 మంది స్త్రీలు ఓటు హక్కునువినియోగించుకోనున్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో 146 గ్రామపంచాయతీల్లో, 1368 వార్డుల్లో సెన్సిటివ్ గ్రామాలుగా, 16 గ్రామపంచాయతీల్లో, 154 వార్డుల్లో హైపర్ సెన్సిటివ్ గ్రామాలుగా గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు**

**నాగార్జునసాగర్ప్రభాత వార్త నవంబర్ 27**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.సమాచారహక్కు మానవహక్కు లా సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల శివశంకరా చారి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా కోతుల బెడద అధికమైందని, కోతుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నందికొండ మున్సిపాలిటీ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, పారిశుధ్య కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతభత్యాలను సైతం త్వరితగతిన అందించాలని తమ సంస్థ తరఫున నందికొండ మున్సిపల్ కమిషనర్ చింత వేణుకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కోతుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నత అధికారులకు నివేదిక



సమర్పిస్తామని, మున్సిపల్ ఆఫీస్ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను సైతం త్వరితగతిన అందుబాటులోకి తెస్తామని, చెత్త సేకరణ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.పారిశుధ్య కార్మికులకు అందవలసిన ఐదు నెలల జీతాల విషయమై స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి పారిశుధ్యకార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశామని ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు మానవ హక్కు ల సమితి రాష్ట్ర కోశాధికారి జి శివశంకరాచారి, దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జి బద్రి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హాస్పటల్ సిబ్బంది

**సతీష్ కుటుంబానికి సహాయం**

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త నవంబర్, 27 :**

నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో పేషంట్ కేర్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసుపత్రి సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సతీష్ కూతురు పేరు మీద 50 వేల రూపాయలు, కొడుకు పేరు మీద 15 వేల రూపాయలు మొత్తం 65 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి సతీష్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## భువనగిరి వార్త

## గీతన్నల రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

**సోషల్ మీడియా కన్వీనర్ బైరు రామకృష్ణ గౌడ్**

**రామన్నపేట, నవంబర్ 27 ప్రభాతవార్త**



గీతన్నా చలో సూర్యాపేట పేరిట నిర్వహిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు నవంబర్ 28న సూర్యాపేట పట్టణంలో జరుగే రణభేరి భారీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని గీతా కార్మికుల సంఘం సోషల్ మీడియా కన్వీనర్ బైరు రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న భారీ ప్రదర్శన,బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు వేలాదిగా గీత కార్మికులు తరలిరావాలని కోరారు.బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరుగే ప్రతినిధుల మహాసభలలో రాష్ట్రంలోని గీతా కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా నిరక్ష ్యల్లి చేస్తుందని, గీత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని , పెండింగ్లో ఉన్న దాదాపుగా 13 కోట్ల ఎక్స్ గ్రేషియా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి గౌడ యువతి ,యువకులకు ఉపాధి కల్పించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఎక్స్ గ్రేషియా ను 5 లక్షల నుంచి 10 లక్షల పెంచాలని, పెన్షన్ 2 వేల నుంచి 4 వేల రూపాయలకు పెంచాలని, వృతి చేసే ప్రతి గీత కార్మికునికి సేఫ్టీ మోకు మరియు టూ వీలర్ బైక్ అందించాలన్నారు, ఆయన వెంట సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకిటి శ్రీనివాస్ ఉన్నారు.

## చిన్న నీటి వనరుల గణనపై ఎన్యుమరేటర్లకు శిక్ష

**భువనగిరి రూరల్ నవంబర్ 27 :**

భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చిన్న నీటి వనరుల గణన పై తహసిల్దార్ కార్యాలయంలో ఎన్యుమేరే టర్లు,సూపర్వైజర్లకు సిపిఓ వెంకటరమణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి ఐదేళ్లకోసారి చిన్న తరహా నీటి వనరుల గణన 2 వేల హెక్టార్ల లోపు ఆయకట్టు గల వనరుల గణన చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఏడవ చిన్న తరహా సాగునీటి వనరుల గణన స్మార్ట్ఫోన్లో యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ పద్ధతిన నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యాలయ జిపిఓ లు, డి ఆర్ డి ఓ లో పనిచేస్తున్న టెక్నికల్, అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ఎన్ యు మై రైటర్ గా సర్వే చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ భరత్, డిప్యూటీ గణాంక అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి మల్లేశం, ఏపీవో బాలస్వామి, ఎంపీ ఎస్ఓ బాల నరసింహ పాల్గొన్నారు.

## తొలిరోజు నామినేషన్ల స్వీకరణ

**మద్దిరాల /నవంబర్ 27:ప్రభాత వార్త:**



మండల పరిధిలోని ఐదు నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సర్పంచులుగా 15 మంది వార్డు మెంబర్లుగా రెండు నామినేషన్లను గురువారం వేశారు మొత్తంగా 17 నామినేషన్లకు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను ఆర్వోకు సర్పంచ్ అభ్యర్థులు అందజేశారు ఈ కార్యక్రమంలో అభ్యర్థులు చిలువేరు లింగరాజు రేసు లింగన్న అంగ్రేకుల రామ్మూర్తి ఉమామహేశ్వర్ మద్దెల బిక్షపతి తిరుమలేష్ ఉపేందర్ బీస్ వీరన్న తదితరులు ఉన్నారు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలో నగదు బహుమతులు

మిర్యాలగూడ నవంబర్ 27 (ప్రభాత వార్త):

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మిర్యాలగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకలవాడ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని ఎస్.కె ఆయుష సిద్దికి వ్యాసరచన పోటీలో డివిజన్ స్థాయిలో ద్వితీయ స్థానం పొంది 2000 రూపాయల నగదు బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపన్యాసం, వ్యాసరచన పోటీలో పాల్గొని ,చక్కటి దస్తూరి మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. బహుమతులు పొందినబాలబాలికలను



అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రహీం, కర్నాటి శ్రీనివాస్, అజ్మత్ ఖాన్ నీలియ, పద్మజ, నల్లమేకల వెంకయ్య ముదిరాజ్ , బచ్చలకూరి సైదులు పద్మావతి, ఉదయ్ కుమారి, సైదానాయక్ , శ్రీనివాస్ జయరాజు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ యుటిఎఫ్ జిల్లా సభను విజయవంతం చేయాలి

వేములపల్లి , నవంబర్ 27ప్రభాతవా



టీఎస్ యుటిఎఫ్ జిల్లా సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా వివోటి టి కన్వీనర్ దాసరి ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఈనెల 30న తిప్పర్తి లో జరిగే యుటిఎఫ్ జిల్లా సభ గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయ , విద్యా రంగ సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బైరం బాలరాజు, కార్యదర్శి ఎం రమాదేవి, ఎం సుమన్ ,బి రమేష్ ,రమణారెడ్డి, యాదమ్మ, ఫిర్దోస్, విజయభాస్కర్, నాగశ్రీ ,నాగమణి, జానయ్య, వెంకటరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ ఏజెంట్ల దందా

మిర్యాలగూడ, నవంబర్ 27. ప్రభాసవార్త:.

రెవిన్యూ శాఖలో అవినీతి పనుల అక్రమాలకు అడ్డాగా మారి ప్రైవేటు ఏజెంట్లతో దందా కొనసాగడంతో అర్హులైన రైతుల ఫైల్లు కదలక భూముల పట్టాలు కాక ఫైల్ ఒక్కొక్క రేటు చొప్పున సాగుతున్న అక్రమ వసూళ్లతో తహశీల్దార్ కార్యాలయం అవినీతి కంపు కొడుతుంది. వివరాల్లోకెళ్తే నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల తహశీల్దార్ కార్యాలయంలో వాస్తవంగా సాగు చేసుకుంటున్న రైతులు తమ భూములను పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులపై రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కొరవడి క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేసినప్పటికీ ఫైళ్ళకు తుది పరిష్కారం లభించక రైతులు ఆందోళన చెందుతున్నట్లు బీసీ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పగిడి జీ దయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్యలు అన్నారు. గురువారం వారు స్థానికంగా మాట్లాడుతూ భూభారతిలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో చేసుకున్న దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు విచారణ జరిపి సర్వే నిర్వహించి ఫైళ్లను పక్కన పడేస్తున్నట్లు ఆరోపించారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల జోక్యం అధికం కావడంతో సామాన్య రైతులు కార్యాలయంలోకి వెళ్లలేక సంబంధిత రెవెన్యూ అధికారులు



సిబ్బంది సైతం వారు చెప్పినట్లే పనులు చేస్తూ రెవిన్యూ అధికారులను త మకను సన్నల్లో పనిచేయించుకుంటున్నట్లు తెలిపారు. విచారణ జరిపిన ఫైళ్ళ తుది నివేదిక ఉన్నతాధికారులకు పంపించడంలో ఆయా ఏజెంట్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికారులను ఆదేశిస్తున్నట్లు ఆరోపించారు. సంబంధిత రెవిన్యూ కార్యాలయంలో ప్రై వేట్ ఏజెంట్ల దందా ఇలాగే కొనసాగితే భూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మ ప్రవేశపెట్టిన భూభారతి లక్ష్యం నెరవేరదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వాస్తవమైన రైతులకు పట్టాలనందించి న్యాయం జరిగేలా చూడాలన్నారు. వారి వెంట ఎమ్మార్పీఎస్, బీసీ సంఘం నాయకులు ఎస్డి ఖాదర్, ఎస్.కె సద్దాం, మధు గౌడ్,ఎర్ర మాద కుమార్,అశోక్, రమేష్,వినోద్ తదితరులున్నారు.

## నాగేశ్వరరావు యాదవ్ కు ఘన సన్మానం

మిర్యాలగూడ నవంబర్ 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఫోటో పత్రిక ఎడిటర్ పుట్ట నాగేశ్వరరావు యాదవ్ ను గురువారం మిర్యాలగూడ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. నాగేశ్వరరావు ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందగా మిర్యాలగూడ జర్నలిస్టులు శాలువా,పూలదండతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని, మరింత ఉత్సాహంతో పనిచేసి పత్రికా రంగానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదోద్దీన్, మహమ్మద్ అస్లాం, అయూబ్, అశోక్, నరేందర్ రెడ్డి, నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణకు కమిటీలు

మిర్యాలగూడ నవంబర్ 27 ప్రభాతవార్త

బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సి డి పి ఓ ఆర్ మమత అన్నారు. గురువారం పట్టణంలోని 17,18 వార్డులలో ఆమె మాట్లాడుతూ అక్రమ దత్తత, బాల్యవివాహాలను అడ్డుకోవడం, స్కూల్ డ్రాప్ అవుట్, భ్రూణహత్యలను నిర్మూలించడం లాంటి అంశాలపై ప్రతినెల మొదటి శుక్రవారం సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి వార్డులోని ప్రజలందరికీ ఇట్టి కార్యక్రమం పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కె.నాగమణి, లీలకుమారి, నాజీమా బేగం, పద్మ వార్డు ఆఫీసర్ రమ్య



.శ్రీనునాయక్ స్కూల్ హెడ్మాస్టర్ కుర్ర కృష్ణ కాంత్, శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి,మహిళా సంఘ సభ్యులు నిర్మల, పద్మ కె గీత, సుహాసిని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పూర్తి చేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలో సబ్ ట్రెజరీ కార్యాలయ భవన నిర్మాణాన్ని సహాయ కోశాధికారి(ఎటిఒ) కడారు ప్రేమ్ చంద్ గురువారం పరిశీలించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4 సబ్ ట్రెజరీ కార్యాలయాలతో పాటు మిర్యాలగూడ సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని సుమారు 40లక్షల రూపాయల వ్యయంతో చేపట్టినట్టు తెలిపారు. నూతనంగా ఎటిఓగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నిర్మాణాన్ని పరిశీలించి భవన నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎఇ గౌతంతో చర్చించారు. పాత భవనం కొంత భాగం రోడ్డు విస్తరణలో కూల్చి వేయాల్సి ఉంటుందని త్వరగా పూర్తి చేయాలని ఎటిఓ కోరగా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎఇ అన్నారు. కార్యక్రమంలో ఎస్టిఒ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ మెహ్రున్నిసా బేగం, కాంట్రాక్టర్ లున్నారు.

## స్థానిక పోరులో గులాబీ జెండా ఎగరాలి

.మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

.మాడుగులపల్లి, నవంబర్ 27ప్రభాత వార్త




స్థానిక సంస్థల ఎన్నికల మండల విస్తృతస్థాయి సమావేశంలో, బిఆర్ఎస్ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.గ్రామపంచాయతీలలో గులాబీ జెండాలను ఎగురవేసి బిఆర్ఎస్ పార్టీ మద్దతు దారులను గెలిపించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు..ఈ కార్యక్రమంలో,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, ఎండి. మోసిన్ అలీ, మిర్యాల మధుసూదన్ రావు, జేరిపోతుల రాములు గౌడ్ ,కర్ర ఇంద్రారెడ్డి ,మారుతి వెంకట్ రెడ్డి, కూరేళ్ల వెంకటాచారి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, పద్మ ,సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మిర్యాలగూడ నవంబర్ 27 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీలో నల్లగొండ జిల్లా నుండి పొడిశెట్టి నాగమణి సహాయ కార్యదర్శిగా, మిర్యాలగూడకు చెందిన బొంద పార్వతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆదిలాబాద్ లో ఈ నెల 26న జరిగిన రాష్ట్ర ఐదవ మహాసభలో నల్లగొండ జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులైన నాగమణి, పార్వతీలను ఎన్నుకుని జిల్లా నుండి ప్రాతినిధ్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రైవేట్ పరం చేసే ఆలోచనను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలని కోరారు. దీర్ఘ కాలంగా అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా యూనియన్ ఆందోళన కార్యక్రమం చేపడుతుందన్నారు. అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

..

కేసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త.

.. మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మహబూబాబాద్ లో మంగళ, బుధ వారాలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.

## లౌకిక పార్టీలు కలిసిన వారితో కలిసి పోటీ చేస్తాం

పాలకవీడు,నవంబర్,27, ప్రభాతవర్త



పాలకవీడు మండలంలో ఒంటరిగా పోటీ చేయాల్సి వస్తే మండలంలో 10 సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తాం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎక్కడ కూడా బిజెపి గెలవకుండా చూడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. మా రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు కలిసి వచ్చే లౌకిక శక్తుల్ని కలుపుకొని పోటీ చేస్తామని తెలిపారు ఇట్టి విషయమై రేపు 30వ తారీకు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని అందులో తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు మతోన్మాద బిజెపిని ఓడించడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు అదే సందర్భంలో లౌకిక శక్తులు కలిసి వస్తే పొత్తులకు సిద్ధమై తెలిపారు ఏది ఏమైనా ఈనెల 30వ తారీకు మండల కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.


## కాంగ్రెస్ కు ఓటు అడిగే హక్కు లేదు...



గరిడేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సర్పంచి ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి అవినీతి కాంగ్రెస్ పై ప్రజలకు వివరించి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి అవినీతి మీద ఉన్న దృష్టి పరిపాలన మీద లేదని విమర్శించారు.తెలంగాణ వ్యతిరేకి మోడీ,తెలంగాణకు శాశ్వత వ్యతిరేకి చంద్రబాబు, తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి, ముగ్గురు కలిసి నీటి మీద కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న తెలంగాణ వ్యతిరేక పనులను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని సరైన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల లో ఐదు గ్రామపంచాయతీలకు చెందిన అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిపారు. మండలంలోని కుతుభిషాపరం, ఎల్బీనగర్, రామచంద్రపురం, కోదండరామపురం, కొండాయిగూడెం లో సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, కే ఎల్ ఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, పెండెం వీరయ్య గౌడ్, పెండెం వెంకట రాములు గౌడ్, మాజీ సర్పంచ్ లు కీతా రామారావు, కర్నాటి నాగిరెడ్డి, బానోతు వెంకటేశ్వర్లు, నల్లపాటి భాస్కర్, బొలిశెట్టి సుధీర్, పంగ వీరస్వామి, మండల నాయకులు కుక్కునూరు అంజయ్య, రేవూరి వీరస్వామి, తెల్లబాటి నరేష్, మాజీ ఎంపీటీసీలు కడియం స్వప్న, స్రవంతి శోభన్ బాబు, ఎల్లావుల వెంకటేశ్వర్లు, కడప ఇసాక్, సింగిల్ విండో డైరెక్టర్లు హేమ్లా నాయక్, పెండెం ధనయ్య గౌడ్, నట్టే సైదయ్య, బండ వెంకట నర్సి రెడ్డి, సందీప్ నాయక్, సతీష్ రెడ్డి, షేక్ గులాం, కానుగు నగేష్, బండ్ల గోపాల్, చిట్యాల లింగయ్య, పిట్ట నరసయ్య, సతీష్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## వెల్లటూరులో వైభవంగా విగ్రహా ప్రతిష్టా మహోత్సవములు

మేళ్ళచెరువునవంబర్27 ప్రభాతవార్త:

మండలంలోని వెల్లటూరు గ్రామములో గురువారం శ్రీలక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి నూతన ఆలయంలో విగ్రహా ప్రతిష్టామహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తుపూజలు, కంకణధారణ, అభిషేకములు, హారతులు, వివిధ హోమములు, భజన కోలాటములతో పురవీధులలో గ్రామోత్సవకార్యక్రమాలు మహా అన్నప్రసాద వితరణ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నిర్వహకులు వేధమూర్తులైన బ్రాహ్మణోత్తములు ప్రతిష్ఠాకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## గీతన్నల రణభేరి సభను జయప్రదం చేయాలి..



హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 27 ప్రభాతవార్త

నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగబోయే గీతన్నల రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బిందు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రణభేరి సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంవి.రమణ, ప్రధాన వక్తగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొని ప్రసంగిస్తారని, వారితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని చెప్పారు. రాష్ట్రంలోని గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సభలో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని చంద్రయ్య ,కుక్కడకు లచ్చయ్య ,ఎరుకల వీరనాగులు, కుక్కడప్పు గోవిందు ,కెవి రాజు, కుక్కడపు శీను ,మొక్క.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువులో 3 నుంచి నామినేషన్ల స్వీకరణ

మేళ్ళచెరువునవంబర్27 ప్రభాతవార్త:

మండలములోని16గ్రామపంచాయితీలలో ఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామని గురువారం అధికారులు తెలిపారు. డిసెంబర్ 5 సాయంత్రం గం.05.00 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని డిసెంబర్ 6 నామినేషన్లను పరిశీలన చేస్తామని, అదేరోజు సాయంత్రంగం.05.00ల తర్వాత చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని డిసెంబర్ 7వ తేదీ సాయంత్రం గ.05.00ల వరకు అప్పీళ్ళను స్వీకరిస్తామని డిసెంబర్ 8న అప్పీళ్ళను పరిష్కారముచేస్తామని, డిసెంబర్ 9 పగలు గం.03.00ల లోపులోనామినేషన్ల ఉపసంహరణ స్వీకరిస్తామని డిసెంబర్ 9 సాయంత్రం పోటీచేస్తున్న అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటిస్తామని, డిసెంబర్ 17వ తేదీ ఉదయం గం.07.00ల నుండి పగలు గం.01.00ల వరకు ఎన్నికలు నిర్వహిస్తామని, అదేరోజు వెంటనే పగలు గం.02.00ల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమము నిర్వహిస్తామని తదుపరి వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అధికారులు వివరించారు. మండల ములోని అన్ని గ్రామాల, అన్ని పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికలు ప్రశాంతముగా జరిగేందుకు సహకరించాలని అధికారులు కోరారు.

## గాయపడిన కూలీలు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మిర్యాలగూడ రోడ్ లోని సాయి బాలాజీ ఫోర్ బాయిల్డ్ రైస్ మిల్లులో బూడిద లారీలోకి లోడ్ చేస్తుండగా ఒకసారి గా బూడిద కుప్పకూలి నలుగురు కార్మికులు గాయపడిన ఘటన గురువారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడలోని శ్రీరంగాపురం కు చెందిన కూలీలు రైస్ మిల్లులో బూడిద లోడ్ చేస్తుండగా వేడి బూడిద ఒక్కసారిగా కుప్ప కూలి వారి మీద మీద పడడంతో కార్మికులు సాతినేని దుర్గ, షేక్ ఫిరోజ్, జాన్ బి, మదార్ లు గాయాల బారిన పడ్డారు. వీరిని 108 ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించగా దుర్గ, ఫిరోజ్ ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స కోసం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరికీ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.




## భాషా వికాసంతో జ్ఞాన సముపార్జన




నేరేడుచర్ల నవంబర్ 27 ప్రభాతవార్త

భాషా వికాసం తోనే జ్ఞాన సముపార్జన చేపడుతుందని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు, ఇంగ్లీష్ ఒలింపియాడ్,ఎడ్యుక్వెస్ట్ మండలస్థాయి ప్రతిభాపోటీలను ఆంగ్లోపాధ్యాయులఫోరం ఆధ్వర్యంలో పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలలోనిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతపోటీప్రపంచవిద్యాఉద్యోగవకాశాలలో ఆంగ్లంఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని పాఠశాలలలో విద్యార్థులఅభ్యసనసామర్థ్యాలసాధన ఆంగ్లభాషోపాధ్యాయుల కృషిమీదే ఆధారపడిఉందని పేర్కొన్నారు ఆంగ్లభాషావికాసానికిబాటలువేయాలని కోరారు, ఈ పోటీలలో సీనియర్ విభాగంనందు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన విద్యార్థినిప్రథమస్థానం ఎస్ శివమణి , ఎడ్యుక్వెస్ట్ పోటీలో పి ఎం సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థిని కె అక్షరదీపిక , జూనియర్ విభ్నాగలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికలదిన్నె విద్యార్థినీలు ఎం పూజిత, పి శ్రీజఇలు గెలుపొందగా బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆంగ్లోపాధ్యాయులు టి రాఘవరెడ్డి,వీరారెడ్డి, హుస్రూన్,ఎన్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ఎం సైదులు ఆర్ శౌరి టి రామ్మూర్తి వై జానయ్య కట్టా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## భగీరథ చాంబర్ తొలగించకుండానే రహదారి నిర్మాణం

నేరేడుచర్ల నవంబర్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని మిర్యాలగూడ రోడ్డు నుండి జాన్ పహాడ్ రోడ్డు వరకు నిర్మించిన బైపాస్ రోడ్డులో మిషన్ భగీరథ చాంబర్ తొలగించకుండానే రహదారి నిర్మించారు, రహదారిపై ఉన్న ఈబు ఛాంబర్ వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది, ఛాంబర్ ను గమనించకుండా వేగంగా వచ్చేద్విచక్ర వాహనా చోదకులు ప్రమాదానికి గురయ్యే ప్రమాదం ఉంది, భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు కూడా ప్రమాదం జరగవచ్చు, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చాంబర్ ను తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు

## శ్రీసాయి నాథుని పల్లకి సేవా ఉత్సవం

మేళ్ళచెర్వు నవంబర్ 27 ప్రభాత వా ర్త



స్థానిక శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సంధర్భంగా పల్లకి సేవ హారతులు, అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు,గోమాతకు పూజలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ, శివధనుంజయ శర్మతో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.

**యాదగిరిగుట్ట, నవంబర్ 27,ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ లో భాగంగా జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు , నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. గురువారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో



పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పత్తి విక్రయ పరిమితి పెంపు

## ఎకరాకు 7 నుంచి 12 క్వింటాళ్లకు పెంచిన సీసీఐ పత్తి రైతులకు ఊరట

**ఆలేరు, నవంబర్ 27,ప్రభాతవా ర్త**

భారత పత్తి సంస్థ(సీ సీఐ) కొనుగోళ్లలో ప్రధాన అవరోధంగా నిలిచిన పరిమితి నిబంధన తొలగిపోయింది. ఎకరానికి ఏడు క్వింటాళ్ల పత్తినే విక్రయించే అవకాశం ఉండగా, తాజాగా 11.5 నుంచి 12 క్వింటాళ్ల వరకు అమ్ముకునే వెసులు బాటును రైతులకు కల్పించారు. ఈ మేరకు రెండో రోజుల క్రితం వ్యవ సాయాధికారులకు ఈ మేరకు సీసీఐ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఆలేరు మండలం లో 3890 ఎకరాల్లో పత్తి సాగు చేయగా మూడు జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఈ జిన్నింగ్ మిల్లుల సామర్థం నాలుగు లక్షల క్వింటాళ్లు కాగా ఈసారి ప్రతి కూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇందులో దాదాపు సగం సరుకే అంటే రెండు లక్షల క్వింటాళ్ల వరకే సీసీఐ నాణ్యతా ప్రమాణాలకు అనుగు ణంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈసారి సీసీఐకి పత్తి విక్రయించే రైతులు తమ స్మార్ట్ ఫోన్లలో ఖకపాస్ కిసాన్ఖ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని సరుకును మిల్లుకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది. అయితే ఇందులో ఎకరాకు తొలుత 12 క్వింటాళ్ల విక్రయించేందుకు అవకాశం ఇవ్వగా, ఈనెల 2 నుంచి ఏడు క్వింటాళ్లకే పరిమితి విధిం చారు. సాధారణంగా పత్తి ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్లు వస్తుం దని, ఈసారి వర్షాలతో దెబ్బతినడంతో సగటు దిగుబడి 12 క్వింటాళ్లుగా అధికారులు లెక్కించారు. అయినప్పటికీ సీసీఐలో ఏడు క్వింటాళ్లకే అవ కాశం ఉండడంతో రైతులు మిగిలిన సరుకు నాణ్యత ఉన్నప్పటికీ ప్రైవే టుకు తక్కువ ధరలకు విక్రయించుకున్నారు. ఈ పరిమితిని 12 క్వింటాళ్లకు చేయాలని అటు రైతులు, ఇటు మిల్లర్లు కొద్దిరోజులుగా సీసీ ఐని కోరుతున్నారు.ఏఈవో ధ్రువీకరణతో పరిమితి పెంపు......కపాస్ కిసాన్ యాప్ లో ఎకరానికి ఏడు క్వింటాళ్లనే విక్రయించే అవ కాశం ఉండగా దీన్ని 12 క్వింటాళ్ల వరకు పెంచుకునే అవకాశాన్ని వ్యవ సాయ విస్తరణ అధికారి(ఏఈవో) ధ్రువీకరణ ద్వారా ఇచ్చారు. అయితే ఏఈవో ప్రత్యక్షంగా రైతు పండించిన పంటను చూసి వారికి ఇచ్చిన లాగ్ఇన్లో రైతు వివరాలతో దిగుబడిని నమోదు



చేయడం ద్వారా విక్ర యించే అవకాశాన్ని కల్పించారు. ఏఈవో లాగేన్లో రైతు వివరాలు, దిగుబడిని నమోదు చేసి ఆయన మొబైల్ ఓటీపీ ద్వారా ఖిఈల్డింగ్ సర్టి ఫికెట్ తయారై ఆన్లైన్లోనే సీసీఐ కేంద్రానికి వెళుతుంది. రైతు సీసీఐ కేంద్రానికి వెళ్లగానే సదరు పరిమితితో పత్తిని విక్రయించేందుకు వీలుం టుంది. ఈ విషయంలో అవకతవకలకు తావులేకుండా పూర్తిగా ఏఈ వోల ధ్రువీకరణతోనే ఈ ప్రక్రియ నిర్వహించేలా నిబంధనలను రూపొందించారు. అయితే పరిమితి పెంచుకునే అవకాశాన్ని కల్పించి రెండు రోజులవుతున్నప్పటికీ ఈ విషయం పై రైతులకు, మిల్లర్లకు సమాచారం లేకపోవడం గమనార్హం. ఈ విషయంపై మండల వ్యవసా యాధికారి శ్రీనివాస్ వార్త మాట్లాడుతూ సీసీఐకి విక్ర యించే రైతులకు పత్తి పరిమితిని పెంచే అవకాశాన్ని కల్పించారని తెలి పారు. ఏదేమైనా సీసీఐలో పత్తి పరిమితిని ఎకరాకు 7 నుంచి 12 క్వింటాళ్లకు పెంచడం రైతులకు కొంత ఊరట లభించినట్లయింది.

# భక్తులకు మరింత భద్రత కల్పించాలి



**యాదగిరిగుట్ట, నవంబర్ 27,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట కార్యనిర్వాహణాధికారి దేవస్థానం పరిధిలో భక్తుల సౌకర్యం, ఆలయ భద్రతకు సంబంధించిన వివిధ విభాగాలను పరిశీలించారు. మొదటగా, కొండపైన గల పోలీస్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి, అక్కడ అమర్చిన సెక్యూరిటీ వ్యవస్థ, సీసీ కెమెరాల మానిటరింగ్ సిస్టమ్, వాటి పనితీరును పర్యవేక్షించారు. భక్తుల రద్దీ సమయం లో భద్రతా చర్యలు మరింతగా బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా, ఆలయ ప్రాంగణంలో ప్రసాద తయారీ కేంద్రం, ప్రసాద అమ్మకాల కౌంటర్లు, భక్తులకు ఉచితంగా అందజేసే ప్రసాద పంపిణీ వ్యవస్థను సమీక్షించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతంగా నిర్వహించాలనీ ఆదేశించారు. తదుపరి, కొండపై గల వైద్యశాలను సందర్శించి పరిశీలించారు. ఎల్లప్పుడూ అంబులెన్స్ సిద్ధంగా ఉండేలా, అలాగే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో వెంటనే సేవలు అందించేందుకు మరిన్ని వైద్య సదుపాయాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీచేశారు.

# పోటీలతో భాషా ప్రావీణ్యం, మాట్లాడే నైపుణ్యం వృద్ధి :

**రాజాపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :**

ఇలాంటి పోటీల నిర్వహణతో భాషా ప్రావీణ్యం మాట్లాడే నైపుణ్యం వృద్ధి చెందుతుందని రాజపేట ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, పోటీల నిర్వహణ కన్వీనర్ దుడుక జానయ్య అన్నారు. గురువారం రాజాపే టఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో మండల స్థాయి ఎడ్యూక్వెస్ట్ టాక్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలు రాజపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజపేట ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. జానయ్య కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాన్ని, భాషా ప్రావీణ్యాన్ని అభివృద్ధి చేస్తాయన్నారు. పోటీల్లో విజేతల వివరాలు తెలుపుతూ ఎడ్యూక్వెస్ట్ టాక్ (జూనియర్స్) ఈ భాగంలో కుర్రారం ఉన్నత పాఠశాలకు చెందిన జె. ఇందు, రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ కు చెందిన బి. ప్రసన్న, చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన జి. పావని, ఎడ్యూక్వెస్ట్ టాక్ (సీనియర్స్) విభాగంలో ఏంది చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన జి. స్రవంతి, పాము కుంట ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. అఖిల్, రాజపేట ఉన్నత పాఠశాలకు చెందిన కె. రిషిత, ఇంగ్లీష్ ఒలింపియాడ్ (జూనియర్స్) విభాగంలో చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన జి. వివేక్ కళ్యాణ్, సింగారం ఉన్నత పాఠశాలకు చెందిన బి. సాత్విక, ఇంగ్లీష్ ఒలింపియాడ్ (సీనియర్స్) విభాగంలో రాజపేట ఉన్నత పాఠశాలకు చెందిన కె. రిషిత, రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలకు



చెందిన ఎం. అజయ్, లు విజేతలుగా నిలిచారు వారికి బహుమతులు అందజేసిన ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జానయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఎల్టా మండల కో-ఆర్డినేటర్ కె. రమేష్, సభ్యులు ఆర్. శ్యాంసుందర్, సుధారాణి, జానకి, మోనిక, శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.




## ప్రశాంత వాతావరణంలోనే ఎన్నికలు జరగాలి :



**ఆలేరు, నవంబర్ 27, ప్రభాతవా ర్త**

తెలంగాణ రాష్ట్ర మొదటి విడత 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఆలేరు ఎస్ఎస్హెచ్ఓ యాలాద్రి అన్నారు. గురువారం ఆలేరు మండలంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన రిటర్నింగ్ అధికారులు ఏర్పాటు చేసిన నాలుగు క్లస్టర్లను గుండ్లగూడెం, శారజీపేట, కొల్లూరు, కొలనుపాక, సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి క్లస్టర్కు ఇద్దరు కానిస్టేబుళ్లను బంధువస్తు అధికారి విధుల్లో నియమించామని, అదేవిధంగా జాతీయ రహదారి 163 వద్ద హైవే చెక్పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలోని ఓటర్లు ఎన్నికలలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యానికి విలువ తీసుకురావాలని ఎస్ఎస్హెచ్ఓ యాలాద్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ మహేష్, పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో స్టేజ్ 2 అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలి.

**.ఆలేరు, నవంబర్ 27,ప్రభాతవార్త,**

స్థానిక ఎన్నికలలో స్టేజ్ 2 అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన స్థానిక సంస్థల స్టేజ్ 2 అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ కోసం ప్రత్యేకంగా ఒక స్టేజి టు రిటర్నింగ్ అధికారిని



నియమించడం జరుగుతుందని వారు వారికి కేటాయించిన గ్రామపంచాయతీలో ఎంపీడీవో, సహాయక జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో మిగిలిన ఎన్నికల ప్రక్రియలను పూర్తి చేయాలని అన్నారు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ని పరిశీలించడం, గ్రామపంచాయతీ సందర్శించి పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని, సర్పంచు, వార్డు మెంబర్ల ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించే బాధ్యత స్టేజి టు అధికారుల దేనని అన్నారు. అంతే కాకుండా ఉప సర్పంచ్ ఎన్నికను కూడా స్టేజ్ టు అధికారులే నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల్లో ఎక్కువ మెజారిటీ కాకుండా చాలా దగ్గరగా మెజార్టీలు ఉంటాయి కాబట్టి చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, శిక్షణాధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి కార్యాలయ సిబ్బంది, స్టేజ్ టు అధికారులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**సూర్యాపేట టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కొత్త మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడిబుల్ టీ కప్పుల తయారీ పరిశ్రమ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటుకు వారి వంతు ప్రయత్నంగా 'టీ తాగండి కప్పు తినండి' కాన్సెప్ట్‌తో క్రంచీకప్స్ యూనిట్ ను నెలకొల్పిన యజమాన్యంను అభినందించారు. యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి



చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కాస్త చదువు, ఇంకాస్త సృజనాత్మకత తోడైతే ఎలాంటి విజయాలైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు.

## లౌకిక పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం

**సూర్యాపేట టౌన్ , నవంబర్ 27, ప్రభాతవార్త**

:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ బలమైన ప్రాంతాలలో పోటీ చేస్తామన్నారు. లౌకిక పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం !!సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సూర్యాపేట టౌన్ , నవంబర్ 27, ప్రభాతవార్త:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు లౌకిక పార్టీలతో అవగాహన చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. సర్పంచిగా పోటీ చేయని గ్రామాలలో



బిజెపి ఏతర పార్టీలతో కలిసి సర్దుబాటు చేసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, చెరుకు ఏకలక్షి మ్మ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు, నాయకులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మే రెడ్డి కృష్ణారెడ్డి, పోలోజుసైదులు, బత్తుల జనార్ధన్ పాల్గొన్నారు.

## లౌకిక పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట టౌన్ , నవంబర్ 27, ప్రభాతవార్త:**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు లౌకిక పార్టీలతో అవగాహన చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. ప్రస్తుతం చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికలో వామపక్ష పార్టీలతో కలిసి ముందుకు సాగుతామన్నారు.ఈ ఎన్నికల్లో తమ పార్టీ బలమైన ప్రాంతాలలో పోటీ చేస్తామన్నారు.జిల్లాలో 56 సర్పంచ్ స్థానాల్లో బరిలో దిగుతామన్నారు. సర్పంచిగా పోటీ చేయని గ్రామాలలో బిజెపి ఏతర పార్టీలతో కలిసి సర్దుబాటు చేసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, చెరుకు ఏకలక్షి మ్మ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు, నాయకులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మే రెడ్డి కృష్ణారెడ్డి, పోలోజుసైదులు, బత్తుల జనార్ధన్ పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**..నూతనకల్.. నవంబర్ 27 ప్రభాతవార్త**

..గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి భవనం, మిర్యాల గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నిక కై జరుగుతున్న నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా రిటర్నింగ్ అధికారులు చూడాలని తెలిపారు. మండలంలో ఆయా గ్రామాలకి సంబంధించి క్లస్టర్ వైజ్ గా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరినీ మాత్రమే అనుమతించాలని,అదేవిధంగా వాహనాలు నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలోనే ఆపివేయాలని అధికారులను ఆదేశించారు.నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి సందేశాలు ఉన్నా హెల్ప్ డిస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామాల వారీగా స్వీకరించిన నామినేషన్ పత్రాలను వేరువేరుగా భద్రపరచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్,తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, ఆర్ ఓ లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సెక్యులర్ భావాలు కలిగిన వారికే సిపిఎం పార్టీ మద్దతు

**తుంగతుర్తి. నవంబర్ 27. ప్రభాతవా**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం ఉన్న గ్రామాల్లో పోటీ చేస్తుందని మిగతా చోట్ల మతతత్వానికి వ్యతిరేకంగా సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తులకు మద్దతిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఆర్ఎస్ఎస్ , బజరంగదళ్ విధానాలకు అనుకూలంగా బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేద మధ్యతరగతి వర్గాలపై బారాలను మోపే విధానాలను అవలంబిస్తుందని అన్నారు .దేశంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తూ నిరుద్యోగ సమస్యను తెచ్చిపెడుతుందని నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు .పెట్రోల్ డీజిల్ ధరలను వంట గ్యాస్ ధరలను ఇప్పటికే అనేకసార్లు పెంచిందని తమకు



అనుకూలంగా లేని ఓట్లను తొలగిస్తూ అక్రమ పద్ధతిలో వివిధ రాష్ట్రాలలో ఎన్నికల్లో గెలుస్తుందని అన్నారు .ప్రజల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులను ప్రజాతంత్ర వాదులను మేధావులను నక్సలైట్ల పేర్లతో కాల్చిపడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .దేశంలో యువత ,మహిళా భద్రత లేకుండా పోయిందని అందుకే ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని పూర్తిగా రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఓడించాలన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్ ,గడ్డం ఎల్లయ్య ,బోనాల వెంకన్న ,జోగులూరి దేవరాజు ,మడిపల్లి యాదగిరి ,ఉప్పుల సోమయ్య, జాజుగాల్ల ముత్తయ్య ,నాగయ్య, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్

**తుంగతుర్తి . నవంబర్ 27. ప్రభాత వా**



ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడును, ఏడికిష్టను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కన్వీనర్ ఎల్లబోయిన కృష్ణవేణి ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు గురువారం. నిర్వహించారు. ఆంగ్లంలోని గ్రామరు ,ప్యాసేజీలపై 50 మార్కులకు పరీక్ష నిర్వహించగా విద్యార్థులు వి గోపీచంద్, మగ్దూం, భవిష్య ,అర్చన మంచి మార్కులు సాధించారని వీరిని జిల్లా స్థాయికి పంపనట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు యం సురేందర్, యాకన్న, తిరుమల్ రెడ్డి , రవికుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిశాల గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన కుంభం మంజుల సతీష్ గౌడ్



**తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ క్లస్టర్ లో వెలిశాల గ్రామ సర్పంచ్ గా కుంభం మంజుల సతీష్ గౌడ్ నామినేషన్ దాఖాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తూన్న మమ్ములను ప్రజలు అధిక మెజారిటీ తో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.

## మామిడాల సర్పంచ్ గా నామినేషన్ వేసిన గజ్జి లింగయ్య



**తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల మామిడాల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి లింగయ్య గురువారం వెలిశాల క్లస్టర్ లో నామినేషన్ వేశారు. మామిడాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా గ్రామానికి ఎన్నో సేవలు చేశారు. ప్రజా సేవలో నిరంతరం కృషి చేస్తున్న గజ్జి లింగయ్య ను భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి అబ్బాస్, పి ఎ సి ఎస్ సి డైరెక్టర్ కిష్టునాయక్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దండుమల్కాపురం, తూప్రాన్ పేట లో కాంగ్రెస్ జెండా దిమ్మల కూల్చివేత

**చౌటుప్పల్ నవంబర్ 27 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామ చౌరస్తాలో, తూప్రాన్ పేట్ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మలను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కొన్ని రాజకీయ పార్టీల ముసుగులో పథకం ప్రకారం బుధవారం అర్ధరాత్రి గంటల సమయంలో పెద్ద సుత్తితో జెండా దిమ్మలను ధ్వంసం చేశారని, తెలంగాణ జాగృతికి సంబంధించిన కార్యకర్తలు ఈ దారుణానికి పాల్పడినట్లుగా తెలిసిందని, దీనిపై విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనతో స్థానికంగా రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. దిమ్మలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని ఇంద్రసేనారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఘటనాస్థలానికి చేరుకుని దిమ్మల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా



పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తదితరులు మాట్లాడుతూదిమ్మలను కూలగొట్టడం రాజకీయ అక్రమాలకు నిదర్శనమని, దుండగులను పట్టుకుని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల ముందు ఇటువంటి ఘటనలు గ్రామాల్లో ఉద్రిక్తతలను పెంచుతున్నాయని, ప్రజాస్వామ్య విలువలకు హానికరమని నాయకులు వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతుతో నిజాయితీగా పోటీ చేయాల్సిన సమయంలో దిమ్మలు కూలగొట్టడం హెయమైన చర్య అని వారు పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ

**చౌటుప్పల్, నవంబర్ 27 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన 240 మంది విద్యార్థులకు గురువారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికీలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్




లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు కవిత, అనిత, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**బిజెపి మండల అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి**

**భువనగిరి రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త**

:స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు పనిచేయాలని భువనగిరి మండల శాఖ అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల సన్నాక సమావేశం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇన్చార్జ్ పట్నం శ్రీనివాస్ లు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో అమలవుతున్న కేంద్ర పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో తప్పనిసరిగా పోటీ చేసి కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్




కుమార్, స్థానిక సంస్థల మండల ఇంచార్జ్ కేసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు మట్ట ఆంజనేయులు గౌడ్, పడమటి మాణిక్యం రెడ్డి, నల్ల మాస్ కుమార్, భువనగిరి సిద్దు గౌడ్, బబ్బూరిశంకర్,నల్లమల శేఖర్ గౌడ్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలి

**అడ్డగూడూరు,నవంబర్ 27 ప్రభాతవార్త:**


ఈ నెల 29న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అడ్డగూడూరు మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి గురువారం ప్రతీక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2009 నవంబరు 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు కాబట్టి 29వ తేదీనీ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# ల్యాబ్ టెక్నీషియన్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన కృష్ణ.

**త్రిపురారం, నవంబర్ 27. ప్రభాత వార్త:.**

నిర్దేశించిన జీవిత లక్ష్యానికి చేరుకోవడంలో తమకున్న అన్ని వనరులను వినియోగించుకొని క్రమశిక్షణ పట్టుదల కృషితో విజయాన్ని అందుకున్న పానుగోతు కృష్ణ పలువు రికి ఆదర్శనీయుడు. వివరాలిలా ఉన్నాయ మండలంలోని కాపువారి గూడెం గ్రామానికి చెందిన పానుగోతు కృష్ణ ప్రత్యేక ప్రణాళికతో ఆహర్నిశలు శ్రమించి వ్రాసిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాలు ఊరికి ఆదర్శనీయుడిగా కావడం పట్ల తండావాసులు హ ర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పలువురు ఆయనను అభినందించారు.



# బెల్ట్ షాప్ పై పోలీసుల దాడి

**మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభావతవార్త**

రవీంద్ర నగర్ కాలనీ లో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న బెల్ట్ షాప్ పై గురువారం రాత్రి మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో కుందారపు శేఖర్ రెడ్డి కిరాణా షాప్ లో 17 బీర్లు 21 క్వార్టర్లు లభించినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు. మొత్తం 14.5 లీటర్ల మద్యాన్ని స్వాధీనపరచుకోనీ, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## చౌటుప్పల్ వార్త



# రామన్నగూడెం సర్పంచ్‌గా వజ్జే వీరయ్య యాదవ్ నామినేషన్

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 27 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి సీనియర్ పాత్రికేయులు వజ్జే వీరయ్య యాదవ్ నేడు నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన వీరయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలపై తాను పూర్తిగా అవగాహన కలిగి ఉన్నానని, అనుభవాన్ని ఆధారంగా చేసుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి వర్గానికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు.“ఎవరి సమస్య అయినా.. గ్రామ సమస్యగానే భావించి పరిష్కారం కోసం పనిచేస్తాను“ అని వీరయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంచర్ల పాండు, వజ్జే శ్రీను, శంకర్ నాయక్, దొరపెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యకాళ్లు కాలిస్తే భూమి జీవం నశిస్తుంది

**జాజిరెడ్డిగూడెంనవంబర్ 28 (ప్రభాత వార్త)**

పంట పొలాల్లో వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా నేల ఆరోగ్యం, పంట దిగుబడులు, పర్యావరణం మరియు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు.గురువారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలోని పంట పొలాలను సందర్శించిన ఆయన రైతులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. గడ్డిని కాల్చినప్పుడు ఉష్ణోగ్రత 300!!ది నుండి 700!!ది వరకు పెరిగి, నేలలోని సహజ జీవాలు, బ్యాక్టీరియా, నత్రజని కలిపే సూక్ష్మజీవులు పూర్తిగా నశిస్తాయని తెలిపారు.“గడ్డి కాల్చడం వల్ల నేల శక్తి తగ్గుతుంది, భూమి పలచబడుతుంది మరియు సాగుకు అనుకూల శక్తి కోల్పోతుంది“ అని ఆయన హెచ్చరించారు.గడ్డిలో సహజంగా ఉండే నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్, కార్బన్ వంటి విలువైన పోషకాలు పొగ రూపంలో వృథా అవుతాయని, భూమి నీరు పట్టే శక్తి తగ్గి తర్వాతి పంటల్లో దిగుబడి తగ్గిపోతుందని చెప్పారు.

# పారిశుద్ధ్య కార్మికురాలు పుష్పమ్మ మృతి పట్ల కమిషనర్ జి వెంకట్ రామ్ రెడ్డి దిగ్భ్రాంతి

**చౌటుప్పల్, నవంబర్ 27 ప్రభాతవా**



చౌటుప్పల్ పురపాలక సంఘం నందు తంగడపల్లి వార్డులలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న ఊదరి పుష్పమ్మ అనారోగ్యం తో బుధవారం మృతి చెందారు. గురువారం పుష్పమ్మ పార్థివ దేహానికి మున్సిపల్ కమిషనర్ వెంకట రామ్ రెడ్డి పూలమాల వేసి, సంతాపం తెలియజేసి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ గారితో పాటు మేనేజర్ అంజయ్య ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి ,సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ రేణు కుమార్, జవాన్ అంజయ్య పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# సర్పంచ్ 34, వార్డు 21 నామినేషన్లు

**రాజాపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :**

నామినేషన్లు తొలిరోజు గురువారం రాజాపేట మండలంలోని వివిధ 23 గ్రామాలకు సంబంధించి సర్పంచ్ స్థానాలకు 34 నామినేషన్లు దాఖలు య్యాయని ఎంపీడీవో నాగవేణి తెలిపారు. 208 వార్డులకు సంబంధించి 21 నామినేషన్లు వచ్చాయని తెలిపారు. జాల రెండు, న్యూ జాల 1, పుట్టగూడెం ఒకటి, బేగంపేట ఒకటి, నరసాపూర్ 2, రఘునాథపురం 6, వల్లూరు 3, కాల్వపల్లి 2, నేమిల మూడు, పారుపల్లి ఒకటి, బసంతాపూర్ ఒకటి, బొందుగుల 3, లక్ష్మక్క పెల్లి ఒకటి , సోమారం 2, బూరుగుపల్లి మూడు సర్పంచ్ పదవులకు నామినేషన్లు వచ్చాయని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్



ఇందిరాకర్ అనిత, ఎంపీడీవో నాగవేణి, ఎంపిఒ ఆవుల కిషన్, ఆర్ఐ నర్సింలు తదితరులున్నారు. నామినేషన్ పత్రం రాయడం నేర్పించిన అదనపు కలెక్టర్: యాదాద్రి భువనగిరి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి గురువారం రాజాపేట మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. రాజాపేట, బొందుగుల గ్రామ క్లస్టర్ లో నామినేషన్ ఫారం విషయంలో గ్రామ కార్యదర్శులకు స్వయంగా ఎలా నింపాలి అనే విషయంలో సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపేట యందు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా స్టేజ్ 2 ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో చేయవలసిన నియమ నిబంధనలో గురించి స్వయంగా తెలిపారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కే నాగవేణి, రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్, మాస్టర్ ట్రైనర్స్ ఎస్ సత్తి రెడ్డి, సిహెచ్ హృదయ కుమార్, కార్యాలయ సిబ్బంది పర్యవేక్షకులు ఏ. ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

**తుర్కపల్లి ,నవంబర్ 27 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలో గురువారం రోజున సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక ప్రక్రియకు నామినేషన్ల దాఖలు ప్రక్రియను ప్రారంభించినట్లు మండల ఎన్నికల ఇన్చార్జ్, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ తెలిపారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో గురువారం రోజున 33 గ్రామపంచాయతీలో 49 సర్పంచ్ నామినేషన్లు ,266 వార్డులకు గాను 34 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. బాబు నాయక్ తండ సర్పంచ్ నామినేషన్లు 2, భిల్యా నాయక్ తండ 1 ,చిన్న లక్ష్మపురం1, చోక్ల తండా 2, దత్తాయిపల్లి 2,, దయ్యం బండ తండా 1 ,ధర్మారం 2 ,గంధ మల్ల 4, వార్డ్ మెంబర్ 1



,గొల్లగూడెం సర్పంచ్ 1, వార్డ్ మెంబర్ 1, గోపాలపురం 1, గుజ్జ వాణికుంట తండా 1, వార్డ్ మెంబర్ 5, ఇంద్రానగర్ 2 ,జీతిరం తండా 1, కోనాపురం 1 ,కొండాపురం 1, వార్డ్ మెంబర్ 2, తుర్కపల్లి సర్పంచ్ 4, మాదాపురం 2, వార్డు మెంబర్ 1, మల్యాపురం సర్పంచ్ 2 ,వార్డు మెంబర్ 1, మోతీరామ్ తండా సర్పంచ్ 3, ములకలపల్లి సర్పంచ్ 2, పెద్ద తండా సర్పంచ్ 3, రాంపూర్ తండ 1, వార్డు మెంబర్ 1, రుస్తాపురం సర్పంచ్ 2, వార్డ్ మెంబర్ 5, తిరుమలాపురం సర్పంచ్ 1 ,వాసలమర్రి సర్పంచ్ 1, వార్డు మెంబర్ 5, వీరారెడ్డిపల్లి సర్పంచ్ 3, వార్డు మెంబర్ 4 , వేల్పల్లి సర్పంచ్ 1, వార్డు మెంబర్ 1, వెంకటాపురం సర్పంచ్ 1 ,వార్డు మెంబర్ 7, దాఖలైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, స్టేజ్ వన్ రిటర్నింగ్ ఆఫీసర్స్ మనోహర్ బాబు ,సుజాత, మంజూష, సత్యం, నాగరాజు ,అనంతరెడ్డి ,రవీందర్, నాయక్, శ్రీనివాస్ ,బిక్కు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, చౌహాన్, మహేష్, విజయ్ కుమార్, రాజశేఖర్, శివరాజు, రవీందర్, మధుకర్ ,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దాం

**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారత రాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత అన్నారు. జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ ) సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయు క్త ఆధ్వర్యంలో ఖమ్మం గాంధీ చౌక్ లో బాలికల జూనియర్ కళాశాలలో వంద రోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్స వ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లా డుతూ బాల్య వివాహాల నిర్మూలన అనే ది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని, ప్రజలు, యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతో సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను ఖ మ్మం జిల్లా లో సమూలంగా నిర్మూలించ వచ్చని పునరుద్ఘా టించారు. బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువుకొని ఉ న్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివా హం గురించి ఆలోచించాలని బాలలకు భారత రాణి సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విద్య, ఆరో గ్యం, ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. బాల్య వివాహాలు ఎవ రైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటా యని హెచ్చరిం చారు. బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాల న్నారు. జిల్లా విద్యాశా ఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చే మార్పు ల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి , ఆశా కార్యకర్తలు, అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని కోరారు. రక్తహీ నత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తే వాలని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జి. రవిబాబు మాట్లా డుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణు లచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలి పారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువు కోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ఎయిడ్ సంస్థ డై రెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడు తూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవ స్థ బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమా లు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజ లకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత ఖమ్మం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్ని స్తున్నామని తెలిపారు. అందుకు సహకరి స్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పే రుపేరునా ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజే శారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున డా క్టర్ బిందు శ్రీ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమ స్యలు, మానసిక శారీరక ఇబ్బందులు, మాతా శిశు మరణాలు, రక్తహీనత, సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాల పై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంత రం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా స్థాయి వ్యాసర చన పోటీల లో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహు మతుల ప్రధానం, మెమెం టోలు, సర్టిఫికె ట్లు అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హ బ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవ ల్లుల పోటీలలో విజేతలకు మెమెంటోలు సర్టిఫికెట్లను అతిథుల చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం బా ల్యవివాహాలను జరుపబోము, ప్రోత్స హిం చబోము అని అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె. శ్రీనివాస్, డైరె క్టర్ పోపూరి వాణి, హరి ప్రసాద్ రావు, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బా ధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందు శ్రీ, శారద దుర్గ, సుబ్రమణ్యం, వు మన్ హబ్ బాధ్యులు సమీరీన్, నరేష్, భాస్కర్, రాందాస్, జె. రవీందర్, రవిచంద్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ కే పి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**యాదగిరిగుట్ట, నవంబర్ 27, ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఐ కే పీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఈ రోజు ఎన్ని లారీలు వచ్చాయి, ఎంత ధాన్యం కాంట చేశారు, ఇంకా ఎంత ధాన్యం ఉందని అడిగి తెలుసుకున్నారు. తేమశాతం వచ్చిన ఆరోజు కొనుగోలు చేసి లారీ లోడ్ చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



**తుర్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవా ర్త.**

మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని మండల ఎలక్షన్ ఇంచార్జ్, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్టేజి 2 ఆఫీసర్ల ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ కోసం ప్రత్యేకంగా ఒక స్టేజ్ టు రిటర్నింగ్ అధికారిని నియమించడం జరుగుతుందని, వారు వారికి కేటాయించిన గ్రామపంచాయతీలో ఎంపీడీవో సహాయక జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో మిగిలిన ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును పరిశీలించడం గ్రామపంచాయతీని సందర్శించి పోలింగ్ స్టేషన్లో తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని సర్పంచి, వార్డు మెంబర్ల ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించే బాధ్యత స్టేజ 2 అధికారులు దేనిని అన్నారు. ఉపసర్పంచ్ ఎన్నికను కూడా స్టేజి 2 అధికారులే నిర్వహించాలని అన్నారు. స్థానిక సంస్థల్లో ఎక్కువ మెజారిటీ కాకుండా చాలా దగ్గరగా మెజారిటీ ఉన్నాయి కాబట్టి చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రక్రియను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల గీతారెడ్డి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్స్ అశోక్, నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

## కొలనుపాకలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**ఆలేరు, నవంబర్ 27, ప్రభాతవా ర్త**



కొలనుపాక గ్రామంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్వయంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎన్నికల నియమావళి ప్రకారం కఠినంగా పాటించాల్సిందిగా ఆయన రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని క్లియర్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, చట్టబద్ధతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, అభ్యర్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు నిబంధనలను పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

# జోరందకున్న నామినేషన్ల ప్రక్రియ

**తొలి రోజు సర్పంచ్ స్థానాలకు 205 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు**

**వార్డు స్థానాలకు 134 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు**

**ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎన్నికల అధికారి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

పల్లె పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే జిల్లాలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ జోరందుకుంది. మొదటి రోజే అభ్యర్థులు భారీగా ముందుకు రావడంతో అన్ని మండల కార్యాలయాలు రద్దీగా మారాయి.

### సర్పంచ్ స్థానాలకు భారీ స్పందన

మొదటి రోజే 205 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో తొలి విడత ఆరు మండలాల్లో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు సారధ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేశారు. తొలి విడత ఆలేరు మండలంలో 16 గ్రామ పంచాయతీల గాను 15 నామినేషన్లు, 140 వార్డు స్థానాలకు గాను 9 నామినేషన్లు, రాజాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీల గాను 34 నామినేషన్లు, 206 వార్డు స్థానాలకు గాను 21 నామినేషన్లు, యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల గాను 31 నామినేషన్లు, 198 వార్డు స్థానాల గాను 49 నామినేషన్లు ,ఆత్మకూరు మండలంలో 23 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 43 నామినేషన్లు, 192 వార్డు స్థానాల గాను 14 నామినేషన్లు, బొమ్మల రామారం మండలంలో 35 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 33 నామినేషన్లు, 284 వార్డు స్థానాల గాను ఏడు నామినేషన్లు, తుర్కపల్లి మండలంలో 33 గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల కుగాను 49 నామినేషన్లు, 266 వార్డు స్థానాల గాను 34 నామినేషన్ల చొప్పున తొలి రోజు 153 సర్పంచ్ స్థానాలకు 205 నామినేషన్ దాఖలుగాక అదే 1296 వార్డు స్థానాల గాను 134 నామినేషన్లు గురువారం దాఖలు అయ్యాయి.ఎన్నికల నిర్వహణను ప్రతిబింబించేలా ప్రతి పంచాయతీలోనూ అభ్యర్థులు, అనుచరులు ఊరేగింపులతో ప్రచారాన్ని ప్రారంభించారు.వార్డు సభ్యుల స్థానాలకూ పోటీ అదే ఉత్సాహాన్ని కొనసాగించింది.134 మంది అభ్యర్థులు తొలి రోజే నామినేషన్లు దాఖలు చేశారు.స్థానాల సంఖ్యకు మించి అభ్యర్థులు రావడంతో గ్రాస్రూట్ స్థాయిలో పోటీ హోరాహోరీగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈసారి ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎం హనుమంతరావు వెల్లడించారు.ప్రతి మండలంలో ప్రత్యేక మానిటరింగ్ టీమ్‌లు ఏర్పాటు చేశారు.నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగుతుంది.అనవసర గుంపులు, ఊరేగింపులపై నియంత్రణ పై పోలీసులు దృష్టి సారించారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ఇంకా కొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉండడంతో రాబోయే రోజుల్లో సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**జాజిరెడ్డి గూడెంనవంబర్ 27 (ప్రభాత వార్త)**



గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అర్వపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పరిశీలించారు.ఈ సందర్భంగా అర్వపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో భాగంగా కాసర్లపహాడ్ గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.నామినేషన్ ఫారమ్ స్వీకరణ, రికార్డు నమోదు, ధృవీకరణ విధానాలపై ఆయన అధికారుల నుండి వివరాలు తెలుసుకుని, ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని సూచించారు.పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎన్నికలు సాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రతి అభ్యర్థి మరియు ఓటరు హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో జరపాలి

**జనరల్ పరిశీలకులు రవి.**

**సూర్యాపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:**




పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరపాలని జనరల్ పరిశీలకులు రవి అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల,సముదాయంలోని కలెక్టర్ విసి ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పి కే నరసింహ లతో కలిసి ఆయన గ్రామ పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటర్లకు అవగాహన కల్పించితమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని అన్నారు.ఓటర్ స్లిప్స్ పంపిణిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల పై వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయి లో నిజ నిర్ధారణ చేసిన తర్వాతనే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉద్యోగులు ఎన్నికలలో అభ్యర్థులకు మద్దతు తెలిపిన, ప్రచారంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడతలో సూర్యాపేట, ఆత్మకూరు ఎస్,తుంగతుర్తి, తిరుమలగిరి, మద్దిరాల, నాగారం, నూతనకల్, జాజిరెడ్డిగూడెం మండలాలలోని 159 గ్రామ పంచాయతీ లకు,1442 వార్డులకు,రెండవ విడతలో చివ్వేంల, పెన్ పహాడ్, కోదాడ, మునగాల, అనంతగిరి, నడిగూడెం, మోతే, చిలుకూరు మండలాలలోని,181 గ్రామ పంచాయతీ లకు, 1628 వార్డు లకు అలాగే మూడవ విడత హుజూర్నగర్, మఠంపల్లి, మెల్లచెర్వు, చింతలపాలెం, పాలకీడు, నేరేడుచర్ల,గరిడేపల్లి మండలాల్లోని 146, గ్రామ పంచాయతీ లకు, 1318 వార్డ్ లకుఎన్నికలు,జరుగుతున్నాయని మొత్తం ఓటర్లు 6,94,815 మంది ఉన్నారని తెలిపారు.నామినేషన్ స్వీకరణ కేంద్రాలు మొదటి విడతలో 44 , రెండవ విడతలో 49 , మూడవ విడతలో 38 ఏర్పాటు చేశామని వివరించారు.సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అభ్యర్థుల ఖర్చులు లెక్కించుటకు 23 ఫ్లయింగ్ స్క్వాడ్లు,4 స్టాటిక్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని,ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమైన చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.జిల్లా ఎస్పి కె నరసింహ,మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకు పోలీసు శాఖ నామినేషన్ కేంద్రాల వద్ద,పోలింగ్ కేంద్రాలలో భద్రత కొరకు బలగాలను ఏర్పాటు చేశామని అన్నారు.,ఎన్నికలు జరిగే రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ నుండి ఓట్లు లెక్కింపు పూర్తి వరకు ఐదు దశలలో బందోబస్త్ ఏర్పాటు చేశామని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామని వివరించారు.సోషల్ మీడియా, గ్రీవెన్స్ సెల్ ప్రారంభం,సోషల్ మీడియాలో రాజకీయ ప్రచారం, అసత్య ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు, ఓటర్లను ప్రభావితం చేసే సందేశాలు, ఉద్రిక్తతలను రేకెత్తించే వ్యాఖ్యలు కఠినంగా నిషేధించబడినవని జాగ్రత్తగా పర్యవేక్షి ంచాలని సూచించారు.ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సూచనలు స్వీకరించి చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయబడిందనిఎన్నికల నియమావళి ఉల్లంఘనలువంటి అంశాలపై వెంటనే 6281492368 కు ఫిర్యాదు చేయవచు అని తెలిపారు.నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను పరిశీలించిన పరిశీలకులు,ఈ సమావేశమునకు సీతారామారావు, అప్పారావు, డి పి డి ఎల్ పి ఓ లు నార పార్థ సారధి, పాల్గొన్నారు.

# తొలి రోజు 421 సర్పంచ్ నామినేషన్లు దాఖలు జిల్లా పంచాయతీ అధికారి వెల్లడి

నల్గొండ రూరల్ నవంబర్ 27, ప్రభాత వార్త: తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నల్గొండ, చండూరు డివిజన్లో 318 గ్రామపంచాయతీలలో గురువారం 421 సర్పంచ్ నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా నల్గొండ రూరల్ మండలంలో 31 గ్రామ పంచాయతీలకు 25 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ మరియు మండల పరిషత్తు డెవలప్మెంట్ ఆఫీసర్ నల్గొండ తెలిపారు. మండలంలోని అనంతరం01, అన్నెపర్తి02, చెన్నుగూడెం03, దండంపెల్లి01, దొనకల్01, జి. చెన్నారం01, గుండ్లపల్లి 01, కే. కొండారం01, కంచనపల్లి01, కొత్తపల్లి01, ఎం. దోమలపల్లి01, మేళ్ళ దుప్పలపల్లి01, నర్సింగ్ భట్ల01, పెద్ద సూరారం01, రాములబండ 01, రంగారెడ్డి నగర్01, రసూల్ పుర01, తొరగల్01, వెలుగుపల్లి04 సర్పంచ్ నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,

సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోండి

**త్రిపురారం, నవంబరు 27. ప్రభాతవార్త:.**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ ఐ కైగూ రి నరేష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం స్థానికంగా శాంతిభద్ర తలు, అక్రమ డబ్బు, మద్యం రవాణా, వినియోగం, డబ్బుతో ఓటర్లను ప్రభావితం చేయడం తదితరపలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో వచ్చే నెల 14న నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజల సహకారంతో పోలీస్ శాఖ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యా త్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ సవ్యంగా ఎన్నికలు జరిగేలా చూస్తుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి బహిరంగ సమావేశాలు, సభలు జరుపుకోవాలని పోలీసుల ముందస్తు అనుమతితో పనిచేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలను వివిధ అంశాలపై ప్రభావితం చేయకుండా వ్యక్తిగత విమర్శలు, కుల, మత రాజకీయాలకతీతంగా అభివృద్ధి ధ్యేయంగా తమ ఎజెండాను వివరిస్తూ ప్రశాంతంగా తమ ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. పోలీసుల నిరంతరనిఘా పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాల పరిశీలన, పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఎన్నికల మార్గదర్శకాల మేరకే అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది రాము, శేఖర్, పాషా, చంద్రశేఖర్, ఇబ్రహీం విజయ్ తదితరులున్నారు.

# నామినేషన్ల స్వీకరణ సజావుగా జరిగేలా చూడాలి

**వెలిమినేడులోని నామినేషన్ కేంద్రం పరిశీలన**

**జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ, కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**చిట్యాల రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకురాలు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మి అధికారులకు సూచించారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఆమె గురువారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రంలోని హెల్ప్‌డెస్క్‌ను సందర్శించారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో తీసుకోవలసిన నిబంధనలు, సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్వో గదిని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో కావలసిన ధ్రువ పత్రాలను అభ్యర్థులకు తెలియజేయాలని, నామినేషన్ ఫారాలను స్పష్టంగా చూసి వాటిలో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకునే విధంగా సహకరించాలన్నారు. వారి వెంట స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి, డీపీఓ వెంకయ్య, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి తదితరులున్నారు.

## పల్లెల్లో మొదలైన నామినేషన్ల పర్వం..

**చిట్యాల మండలంలో సర్పంచ్ కు 28 ,**

**వార్డు సభ్యులకు 21 నామినేషన్లు**



**చిట్యాల రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గానూ ఏర్పాటు చేసిన ఆరు క్లస్టర్లలో గురువారం మొదటి రోజు సర్పంచ్ పదవికి 28 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 21 అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని చిట్యాల ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ పదవికి నాలుగు, వార్డు సభ్యులుగా ఒక నామినేషన్, సుంకెనపల్లి సర్పంచ్‌కు ఒక నామినేషన్, ఏపూర్ సర్పంచ్‌కు ఒకటి, వార్డు సభ్యులకు రెండు నామినేషన్లు వేశారు. వెలిమినేడు గ్రామ సర్పంచ్ పదవికి రెండు, వార్డు సభ్యులకు నాలుగు నామినేషన్లు, పేరేపల్లి సర్పంచ్ పదవికి ఒక నామినేషన్ దాఖలయ్యాయి. ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ స్థానానికి రెండు, వార్డు సభ్యులుగా నాలుగు, చిన్నకాపర్తి సర్పంచ్ పదవికి మూడు, వార్డు సభ్యులుగా మూడు నామినేషన్లు సమర్పించారు. పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్‌కు రెండు, వార్డు సభ్యులకు రెండు, ఆరెగూడెం సర్పంచ్‌కు మూడు, పిట్టంపల్లి సర్పంచ్ పదవికి రెండు నామినేషన్లు వచ్చాయి. వట్టిమర్తి సర్పంచ్ స్థానానికి రెండు, వార్డు సభ్యులుగా మూడు, వనిపాకలలో సర్పంచ్‌కు రెండు, వార్డులకు ఒక నామినేషన్, నేరడ సర్పంచ్ మరియు వార్డు స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ దాఖలయ్యాయి. తాళ్లవెల్లంల సర్పంచ్ స్థానానికి ఒకటి, వెంబావి గ్రామ సర్పంచ్‌కు ఒక నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు వెల్లడించారు. అదేవిధంగా సుంకెనపల్లి, బొంగోనిచెర్వు, పేరేపల్లి, బోయగుబ్బ, ఆరెగూడెం, పిట్టంపల్లి, తాళ్లవెల్లంల, ఎలికట్టె, వెంబావి గ్రామాల నుంచి వార్డు సభ్యుల పదవులకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. బొంగోనిచెర్వు, బోయగుబ్బ, ఎలికట్టె గ్రామాల నుంచి సర్పంచ్ పదవికి తొలి రోజున ఒక్క నామినేషన్ కూడా అందలేదని అధికారులు తెలిపారు.

# పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం

**జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**

**మహా మేడారం జాతరను సమన్వయంతో విజయవంతం చేద్దాం**

**చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మహా మేడారం జాతరను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంగా విజయవంతం చేద్దామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. గత జాతర సందర్భంగా జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అందరితో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో సమన్వయ కమిటీ సమావేశం ఓఎస్డి శివం ఉపాధ్యాయ, డిఎస్పి రవీందర్ లతో కలిసి ఎస్పీ ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న మహా జాతరకు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడానికి పదివేల మంది పోలీస్ సిబ్బంది నియమిస్తున్నామని, మేడారంలోని అమ్మవార్ల గద్దల వద్ద మాస్టర్ ప్లాన్ తో పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి అందరికీ ఒకే నిబంధనలు ఉంటాయని, 99 శాతం ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని తెలిపారు. గతంలో రెండు జాతర సందర్భంగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నానని, భక్తులకు ఇబ్బంది కలగకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి గతంలో ఉన్న క్యూలైన్లకు అదనంగా మరో ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 8 క్యూ లైన్ ల ద్వారా భక్తులను అమ్మవార్ల దర్శనం కోసం అనుమతించి మూడు గేట్ల ద్వారా బయటికి పంపించడం జరుగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకునే నిర్ణయాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబోతున్నామని, ప్రత్యేక నినాదంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా భక్తులకు వివరించడం జరుగుతుందని అన్నారు. జాతర సందర్భంగా ఇతర సమయాలలో పలు రకాల వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు జిల్లాలో గంజాయి అమ్మకాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయబోతున్నామని, చెడు వ్యసనాలపై యువకులకు అవగాహన కలిగించడానికి కళాబృందాలచే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అక్రమంగా ఇసుక, ఎర్ర మట్టి, ఇతర వస్తువులను అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, పలు రకాల పశువులు జాతీయ రహదారిపై రాకుండా వాటికి సంబంధించిన యజమానులకు ముందు సమాచారం అందించి వినని పక్షంలో పశువులను గోశాలకు తరలిస్తామని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ములుగు జిల్లాలో పలు రకాల పనులు చేయడానికి వచ్చిన సందర్భంలో వారి వివరాలను పూర్తిగా సేకరించాలని, దీంతో పలు సంఘటనలు చోటు చేసుకోకుండా అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మేడారం జాతర సందర్భంగా పాత్రికేయులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ఆలోచిస్తామని, జాతర విషయంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఎలాంటి సంఘటనలు జరిగిన తన దృష్టి కానీ ఇతర అధికారులు దృష్టి గానీ తీసుకపోవాలని, ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపించకుండా సమస్య పరిష్కారం కోసం పాత్రికేయులు సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 48 సర్పంచ్, 420 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దివ్యాంగులకు ఆటల పోటీ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లా లోని దివ్యాంగులందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం2025 సందర్భంగా ములుగు జిల్లాలోని దివ్యాంగులందరికీ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ క్రింది తెలిపిన జిల్లా స్థాయి ఆటల పోటీలు 29 నవంబర్ 2025 న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం, ములుగు నందు నిర్వహించబడునని జిల్లా సంక్షేమ అధికారి టి.రవి తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు హాజరు కావాలని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులందరికీ జూనియర్స్ 10 సంవత్సరాల నుండి17 సంవత్సరాల వరకు, సీనియర్స్ 18 సంవత్సరాల నుండి 54 సంవత్సరాల విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు సదరం, ఆధార్ కార్డు తీసుకొని రావాలని, అలాగే ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడునని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవచ్చని సూచించారు. అందులకు :1. రన్నింగ్ 2.షాట్ పుట్ 3. చెస్ వినికిడి లోపం : 1.రన్నింగ్ 2. షాట్ పుట్ 3. జవేలిన్ త్రో శారీరకం : 1.షార్ట్ పుట్ 2. జవేలిన్ త్రో 3.క్యారమ్స్ బుద్ధి మంద్యం :1.రన్నింగ్ 2.షాట్ పుట్ మరిన్ని వివరముల కొరకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, ములుగు కార్యాలయం నందు సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.

## మొగుళ్లపల్లిలో ప్రారంభమైన నామినేషన్ ల ప్రక్రియ.

**సర్పంచ్ నామినేషన్ లు 17. వార్డు సభ్యుల నామినేషన్ లు 17**



**చిట్యాల, (మొగుళ్ళపల్లి) నవంబర్ 27 ప్రభాతవార్త;** మొగుళ్లపల్లి మండలంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ఎలక్షన్ కమిషన్ ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం నామినేషన్ ల ప్రక్రియ ను ప్రారంభించారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను ఏడు గ్రామాలను క్లస్టర్లుగా ఎంపిక చేసి నామినేషన్లను స్వీకరించారు. రంగాపూర్, మొగుళ్లపల్లి, పర్లపల్లి, మొ ట్లపల్లి, కార్కి శాల గ్రామాలకు నాలుగు పంచాయతీలను కేటాయించగా, వేములపల్లి, పి డిసిల్ల గ్రామాలకు మూడు గ్రామపంచాయతీల చొప్పున నామినేషన్ ల కోసం కేటా యించారు. అయితే తొలి రోజు 26 గ్రామ పంచాయతీలకు గాను 17 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారని, 212 వార్డు సభ్యులకు గాను 17 మంది అభ్యర్థులు రిజర్వేషన్ల ఆధారంగా నామినేషన్లను సమర్పించినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. నామినేషన్ ల సంద ర్భంగా ఎ లాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ మల్లేష్, ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.